# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : శ్రీ జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక

| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-8 |
| 3. ఫస్ట్ ఆరిజన్ | 9-18 |
| 4. యోగి - యోగ్యత | 19-20 |
| 5. మా గురుదేవులు-మాస్టర్ జె.కె.యం. | 21-29 |
| 6. మిత్ర వాక్యములు | 30 |
| 7. విజయవాడ యోగా సెంటర్ ప్రారంభోత్సవం | 31 |
| 8. పిడుగురాళ్ళ యోగాస్కూల్ - ప్లాటినమ్ జుబ్లీ ఫంక్షన్ | 32-34 |
| 9. మహా పురుష మాస్టర్ యం.యన్. | 35-40 |
| 10. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 41-47 |
| 11. కర్మావలోకనం | 48-56 |
| 12. గ్రంథ పరిచయం | 57-59 |
| 13. ప్రత్యేక సాధన దినములు | 60 |

భక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

2014వ సం॥నకు సభ్యత్వ చందా - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

**లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**

**జె.నారాయణమూర్తి**

అడ్రస్ :

J. Narayana Murthy, Cell: 98495 22671,

12-118, Janapadu Road, Piduguralla - 522 413,

Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ చందా పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2013 అని ఉన్న మీరు రెన్యువల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

**గత సంచిక తరువాయి ....**

**23. Blazing Sun balance Sun tropic Sun blaze.**
**Tropic Sun surround Sun sideways Sun blaze.**

**Sun blaze =** గత నామములలో చెప్పు కొన్నట్లుగా ఇండివిడ్యువల్ లోని ప్రతి లెవెల్ లోని కేంద్రములో ఒక సన్ బ్లేజ్ అవుతూ ఉంటుంది. ప్రతి లెవెల్ లో విశ్వావరణలో సూర్యుని స్థితి సూర్యుని బ్లేజ్, సూర్యుని వెలుగు, సూర్యుని వేడిమి ఉంటుంది.

**Blazing Sun balance Sun tropic Sun blaze.**

ఇండివిడ్యువల్ లోని అన్ని లెవెల్స్ లోని సన్ బ్లేజ్ ఆయా లెవెల్స్ లోని విశ్వావరణ లో మిగిలిన సూర్య వెలుగులను, సూర్యుని వేడి ఆవరణలను, ప్రకాశవంతము చేయుచున్నది. దీనిని బట్టి మనకు అర్ధమగునది ఏమనగా ఒక ఇండివిడ్యువల్ సిస్టమ్‌లోని కొన్ని లెవెల్స్ లో కేంద్రములోని ప్రకాశవంతమైన ఆవరణ అదే లెవెల్ లోని విశ్వావరణలోని సూర్య ప్రకాశమునే ప్రకాశ వంతము చేయు స్థితిలో ఉన్నదని అర్ధమగుచున్నది. అనగా దీని ప్రకాశ స్థాయి సూర్యుని స్థాయి కంటే అధికముగ నున్నదని అర్ధమగును.

ఒక మసక బడిన వస్తువుపైన అంతకంటే ప్రకాశ వంతమైన వెలుగులను ప్రసరింపచేసిన ఆ వస్తువు ప్రకాశించినట్లుగా ఇండివిడ్యువల్ వెలుగులు సూర్య కిరణముల కంటే ప్రకాశవంతమైనందు వల్ల అవి సూర్యవెలుగులను ఇంకా ప్రకాశింపచేయును అని అర్ధము.

**Tropic Sun surround Sun sideways Sun blaze.**

ఇండివిడ్యువల్ లోని కేంద్ర ప్రకాశము **Tropic Sun** సూర్యుని వేడిమిని, సూర్యుని చుట్టూ ఉన్న వెలుగులను, ప్రక్కలకు నెట్టి వేయును. అనగా



ఇండివిడ్యువల్ కేంద్రస్థితుల ప్రకాశములు సూర్యుని కంటే ప్రకాశ వంత మైన స్థాయిలలో ఉన్నచోట సూర్య వేడిమిని, సూర్య వెలుగులను ప్రక్కకు నెట్టి వేయును. మన సాధనలో మన కాన్షస్‌నెస్ ఆ స్థాయికి వెళ్ళినప్పుడు మన సిస్టమ్ ఏ విధముగా ఫీలవుతుందో అప్పుడు మనకు అనుభవమునకు వచ్చును.

**24. First wonders file Saturn turnout Sun working.**
**Silent heat independence aura productions.**

**First wonders file Saturn turnout Sun working.**

మొట్ట మొదటగా శని గ్రహము నుండి వరుసలో కూర్చబడ్డ అద్భుతములు మార్పు చెందుచూ ఉత్పత్తి ని, దిగుబడిని ఇవ్వటమే ఇండివిడ్యువల్ లోని ప్రకాశ వంత కేంద్రము పనిచేయుట క్రిందకు వచ్చును. ఇది బాహ్య ఆవరణ ఉత్పత్తి.

**Silent heat independence aura productions.**

ఆ లెవెల్ లోని స్వంతంత్ర స్థితి చుట్టూరా ఉన్న ఎలాంటి మార్పు లేని ప్రశాంతముగ నున్న అంతర్గత వేడిమి ఒక ఆరా (ఆవరణ)గా ఏర్పడి ఆ ఆరా ఉత్పత్తిని దిగుబడిని ఇచ్చునట్లు చేయును. ఇది అంతరావరణ ఉత్పత్తి.

ఈ రెండూ బాహ్య ఉత్పత్తి, అంతర్ ఉత్పత్తి కలిసి ఒక రూపముగా ఏర్పడును. ఈ రెంటికీ మార్పులు అవసరము. ఉన్నతి అవసరము.

**25. Actions strict meridian howls Mars.**
**Marking miss route tracking travels high.**

**Actions strict meridian howls Mars.**

మెరిడియన్ అంటే ఏమిటో గతములో చెప్పుట జరిగినది. క్రింది లెవెల్ కు పైన ఉన్న ఊర్ధ్వ బిందువును మెరిడియన్ అంటారు. ఆ ఊర్ధ్వ బిందువు అయిన మెరిడియన్ యొక్క ఖచ్చితమైన క్రియా విధానములు మార్స్ గ్రహము యొక్క స్థితిని స్పష్టత చేకూర్చు నట్లుగా, మెరుగు పరచునట్లుగా చేయును.

**Marking miss route tracking travels high.**

విధి - కర్మల బంధము వల్ల తప్పుగా, క్రమానుగతిగా ముందుకు సాగకుండా ప్రక్క మార్గముగా జాడను బట్టి ప్రయాణము చేయుట జరుగును.

మెరిడియన్ మార్స్‌ను ఎంత మెరుగు పరచినను విధి బంధము ప్రక్క దోవలను పట్టించును. ఈవిధముగ జరగకుండుటకు ఈ నామము.

**26.Improved analyze of utilize authority.**

**Working Sun charity sulphur pervades.**

**Sensitive nerves cerebrum celluloid.**

**Improved analyze of utilize authority.**

**authority** = నియంత్రణ చేయు అధికారము

**utilize** = ఉపయోగించుకొనుట

కేంద్ర స్థిత అస్థిత్వము తన ఆవరణలోని వాటిని నియంత్రణ చేయు అధికారము కలిగి అభివృద్ధి చెంది వాటిని విశ్లేషణాత్మకముగ ఉపయోగించుకొను విధానము మెరుగైనది.

**Working Sun charity sulphur pervades.**

ప్రకాశ వంత కేంద్ర స్థిత అస్థిత్వము(సన్) యొక్క నిస్వార్ధ క్రియా విధానము వలన తనచుట్టూ గల అన్య అస్థిత్వములతో కూడిన పనికిమాలిన పాచి లాంటి పదార్ధము ఆ ఆవరణలో సూక్ష్మాతి సూక్ష్మ స్థితులు గా వ్యాప్తి చెందినది. అనగా తన దగ్గిరగా ఉన్నది దూరముగా వ్యాప్తి చెందినది.

**Sensitive nerves cerebrum celluloid.**

**cerebrum** =పెద్దమెదడు

పైన చెప్పిన దాని వలన దూరముగా వ్యాప్తి చెందుట వలన పెద్దమెదడు లోని నాడులలోని సెల్స్ పారదర్శకత్వము కలిగి గ్రాహ్య విషయముగా మరింత సున్నితత్వమును అధిక ధృడత్వమును కలిగి పనిచేయును.



మొత్తము నామమును పరిశీలించిన కేంద్రస్థిత అధికారము వలన తన చుట్టూ గల వాటిని దూరము గా నెట్టి తనచుట్టూ పారదర్శకత్వమును కలిగించి ఉత్తేజ పూరితముగా పనిచేయునట్లు చేయుట జరుగును. ఇది ఇలాంటి మెరిడియన్ స్థాయి చేయు ప్రక్రియ. ఇది ఈ నామము తో సిద్ధించును.

**27.Saliva surrounding sort of knowledge**

**Sun period sudden of columns sensory**

**Fix specific airs filled up fitting throws.**

**Saliva surrounding sort of knowledge**

మన సిస్టమ్ లోని కేంద్ర స్థిత అస్థిత్వములు తమ నుండి తమ తనమును స్రవిస్తవి. ఆ స్రవించిన దానిని "సలీవా" అంటారు. కేంద్ర అస్థిత్వ చలన సామర్ధ్యము లేక జ్ఞానము (నాలెడ్జ్)తన చుట్టూ ఉన్న తన స్రావమును వేటికి వాటికి వేరుపరచి తరగతులుగా విభజించి వాటిని లేకుండా చేయును.

**Sun period sudden of columns sensory**

మన సిస్టమ్ లోని కేంద్ర స్థిత అస్థిత్వములు తమ కంటే తక్కువ స్థాయి అస్థిత్వములకు ఆధారములుగా పనిచేయును. వాటికి గల జ్ఞానం గుర్తించే తత్వం తనకంటే తక్కువ స్థాయి కేంద్ర అస్థిత్వములు(సన్)ఉండు కాల ప్రమాణములను ఆకస్మికముగా, తక్షణమే లేకుండా చేయును.

**Fix specific airs filled up fitting throws.**

**filled up fitting** = కేంద్రము చుట్టూ ఉన్న ఆవరణలో నింపబడిన అమరికలు

పైన పేర్కొన్న రెండు చర్యల వల్ల సిస్టమ్ లోని స్పెసిఫిక్ యిర్స్ కు స్థిరత్వము ఏర్పడి కేంద్రము చుట్టూ ఉన్న ఆవరణలో నింపబడిన అమరికలను బయటకు నెట్టి వేయును.

కేంద్ర అస్థిత్వ చలన జ్ఞానము తన చుట్టూ ఉన్న తన స్రావమును

వేటికి వాటికి వేరుపరచి తరగతులుగా విభజించి వాటిని లేకుండా చేయుట, తక్కువ స్థాయి కేంద్రముల పిరియడ్‌లను తీసివేయుట, చుట్టూ ఉన్న అమరికలను తొలగించుట ద్వారా స్పెసిఫిక్ గ్రైర్ స్థిరబడుట అనేవి ఈ మెరిడియన్ నామము వలన జరుగును.

**28.Communicate column of salt Sun period surrounding**

**Sun's marking sorter work sort of knowledge solved**

**Works fit beginning and bidding waves.**

**Communicate column of salt Sun period surrounding**

**salt =** ఒక అస్థిత్వము వేరొక అస్థిత్వ ముతో కలిసి ఏర్పడ్డ పదార్థము

**Sun period surrounding =**ఒక సిస్టమ్ లోని కేంద్రస్థిత అస్థిత్వ కాల ప్రమాణము ను అంటిపెట్టుకొని ఉన్నటువంటివి.

సిస్టమ్ లోని ఆధారములు ఉత్తర ప్రత్యుత్తర సంబంధమును నెరపి కేంద్రస్థిత అస్థిత్వ కాల ప్రమాణము ను అంటిపెట్టుకొని ఉన్నటువంటి అనేక సమీకరణ సంబంధములు కలిగిన మిశ్రమ సమీకరణ అస్థిత్వములను వేరు పరచి వాటి అస్థిత్వము (సాల్ట్)లను లేకుండా చేయును.

**Sun's marking sorter work sort of knowledge solved**

కేంద్ర స్థిత అస్థిత్వము (సన్) ఏర్పరచిన గుర్తులను అది విడదీసిన క్రియా విధానములను సిస్టమ్ లోని జ్ఞాన తత్వము విడగొట్టి లేకుండా చేయును.

**Works fit beginning and bidding waves.**

పైన చెప్పిన క్రియలు సిస్టమ్ యొక్క మొదలును ("బిగినింగ్") తగిన దానినిగా చేసి దాని నుండి వెలువడు ఆజ్ఞలతో కూడిన ప్రకంపనలను కూడా స్థిర పరచును.

మనము పైన చెప్పిన మెరిడియన్ నామములను గమనించిన కేంద్ర స్థిత అస్థిత్వములు ఏ విధముగ బలపడుచున్నది, స్పెసిఫిక్ గ్రైర్ ఏవిధముగ స్థిరబడుచున్నది వీటి మూలముగ ఒక సిస్టమ్ యొక్క ఆది లేక మొదలు



ఏవిధముగ ఉన్నతీకరింపబడుచున్నది మనకు అర్ధమగుచున్నది. మెరిడియన్ నామముల వలన ప్రతి యొక్క మెరిడియన్ స్థితి క్రమముగ మెరుగు పడును. అది మెరుగు పడుటయే కాక దాని చుట్టూ ఉన్న ఆవరణ ఏవిధముగ ప్రక్షాళన జరుగుచున్నది మనకు అర్ధమగుచున్నది.

వీటిని ఈ నామముల అర్ధములను అవగాహన చేసుకున్న మనము ఈ మెరిడియన్ నామములను ప్రాక్టీస్ చేయుట ఎంత అవసరమో మనకు విపులముగ అర్ధమగును.

**29.Sun sudden serving big breach building build up.**

**Fixed figures feeling sensory column of throws**

**Sun sudden serving big breach building build up.**

కేంద్ర స్తిత అస్థిత్వము (సన్) అకస్మాత్తుగా విడుదల చేయుట ద్వారా ఒక పెద్ద అగాధము ఏర్పడి అది నిర్మితమైనదిగా ఉన్నది. అది ఒక రూపముగా నిర్మాణమయినది.ఆ నిర్మితమైనది స్థిరముగ నున్నది.

**Fixed figures feeling sensory column of throws**

పైన ఏర్పరచిన స్థిరపరచిన స్థితులు రూపములుగా ఏర్పడిన వాటి భావములను, ఫీలింగ్స్‌ను ఆధారములకు గల జ్ఞాన గ్రాహ్య స్థితి బయటకు నెట్టి వేసినది. అనగా అకస్మాత్తుగా ఏర్పడిన అగాధ రూప స్థితులను జ్ఞాన గ్రాహ్య స్థితి బయటకు నెట్టి వేయుటకు గాను ఈ మెరిడియన్ నామము ఇవ్వబడినది. ఇది ఒక విధమయిన ప్రక్షాళనకు పనికి వచ్చు మెరిడియన్ నామము అని మనము గ్రహించాలి.

మిగతా ....... మా రాబోవు సంచికలో

# FIRST ORIGIN

## under Master's view

**(from Master C.V.V. 's explanation)**

గతసంచిక తరువాయి . . . . . . .

# Leprus, lieburf, pusfigrity




**creation diagram**



పైన చూపిన బొమ్మలోని అన్ని స్థితులు సృష్టి క్రమములో ఉన్న ఆవరణలు. ఈ సృష్టికి పైన స్థితి అన్‌మానిఫెస్టెడ్ స్థితి. అన్‌మానిఫెస్టెడ్ స్థితిలో గల ఇండివిడ్యువల్స్ నుండి "లైర్ ఎస్కేప్" గా ఎనర్జీ ఆవరణలు బయటకు వచ్చినవి. వాటిని గురించి మాస్టరుగారు చెప్పుచూ అవి కాస్మిక్ ఆవరణలో ఈ విధముగ ఉన్నవని చెప్పిరి. విశ్వ కుండలిని ఏర్పడుటకు గానీ, అందుండి ప్రతి జీవ కుండలిని ఏర్పడుటకు గానీ ఈ పైన పేర్కొన్న స్థితులే కారణము. వీటి గురించి అర్థము కావలయునన్న వాటికి ఆ పేర్లు పెట్టుటకు గల ఔచిత్యము వాటి పేర్లను విశ్లేషించిన అర్ధమగును. వాటి పేర్లనుబట్టి వాటి గుణగణములను, వాటి క్రియా విధానమును తెలుసుకొనవచ్చును.

అందువలన వాటిని గురించి తెలుకొనుటకు వాటిని వాటి పేర్ల ద్వారా విశ్లేషించుటకు ఒక ప్రయత్నము చేయుదము.

Healing =

-ing = signifying a result of action = ఒక ఫలితమును సూచించే ప్రక్రియ

Healing = స్వస్థత చేకూర్చు ఆవరణ; ఒక రోగమును మాన్పు ఆవరణ,

-ling = conveying sense of direction= మార్గమును సూచించే ప్రక్రియ

How = by what means = ఉపాయము; సాధనము

Howling = స్వస్థత చేకూర్చు సాధనము, ఉపాయము ఉన్న ఆవరణ

Wholing = whole - ing =

whole = as yet un-worked (mining); from which no constituents have been removed= ముడి సదార్ధముగా ఉన్న ఆవరణ; అక్కరలేని వాటిని ఇంకనూ విడదీయని ఆవరణ, ఇంకనూ శుద్ధి కాబడని ఆవరణ

Wholing =స్వస్థత చేకూర్చు సాధనము, ఉపాయము ఉన్నను ఇంకనూ

ఒక మినరల్ గా ఉండి దాని మీద ఎలాంటి ప్రక్రియను మొదలు పెట్టని స్థితి.

Halling = hall - ing

Hall = a large room = ఒక పెద్ద ఆవరణ

Halling = hall - ing = ఒక పెద్ద ఆవరణను ఏర్పరచు స్థితి

పైన చెప్పిన ఈ నాలుగు స్థితులు పరబ్రహ్మ ఆవరణలో లార్డ్ స్థితియందు ఉన్న స్థితులు. ఇవి అన్నియు రిఫ్లెక్షన్ గా ఉన్నవి అని మాస్టరుగారు వారి నోట్సులో చెప్పినారు. ఆ విషయమును తెలియచేయుటకు బొమ్మలో పూర్తిగా గీయని సర్కిల్ లో పైన ఉన్న నాలుగు స్థితులు కలిసి ఒక దానిలోనే ఆ నాలుగు ఇమిడి క్రింద ఉన్నట్లుగా చూపుట జరిగినది. అనగా క్రింద చూపినవి విశ్వములో ఉన్నట్లుగా అర్థము చేసుకోవాలి. అనగా ఈ విశ్వము మొత్తము ఒక ప్రతిబింబముగా మనము గమనించాలి. ప్రతి బింబములో ఒక విషయము ఇక్కడ జరుగుతున్నది అనగా ఆ విషయము అసలులో జరిగిననే ఇక్కడ జరుగును. మొదటగా అది అసలు లో జరుగును. దాని ప్రతి బింబముగా ఇక్కడ జరుగుతున్నది. అనగా మనలో వచ్చు మార్పులు అన్నియు మనము గమనించు మార్పులన్నియు అసలు ఆవరణ అయిన పరబ్రహ్మ ఆవరణలో జరుగుచున్నవి అని మాస్టరుగారు చెప్పుచున్నారు. అనగా ఇక్కడ మనము గమనించే దంతా అసత్యము అని కాదు. ఇక్కడ జరిగేది సత్యమే. అది ఎట్లాంటిదనగా మనము ఢిల్లీ లోక్‌సభలో జరిగే విషయములను టి.వి. లో 'లైవ్' లో చూచి నట్లుగా ఈ విశ్వములో జరిగే విషయములు అన్నియు సత్య లోకములో జరుగు విషయములే. వాటిని మనము ఇక్కడ గమనించుచున్నాము. మనంతట మనముగా ఒక్క విషయమును కూడా మన ఇష్టము వచ్చినట్లుగా చేయుట జరుగదు. మనము చేయుచున్నాము అని అనుకొని చేయు విషయములు కూడా అక్కడ ప్రేరేపింపబడి చేయబడునవి మాత్రమే. ఈ విషయము అర్థమవక మనమే చేయుచున్నాము అని అనుకొనుచున్నాము. ఆవిషయము రిఫ్లెక్షన్ అనే పదము ద్వారా మనము అర్థము చేసుకొన వచ్చును.



(రిఫ్లెక్షన్ అనే పదమునకు మానిఫెస్టేషన్ అనే అర్థము కూడా కలదు. అనగా అక్కడ అది అన్‌మానిఫెస్టెడ్ స్టేట్ లో ఉన్నది. అదే ఇక్కడ మానిఫెస్ట్ అగుచున్నది, అని అర్థము చేసుకొన వచ్చును.

రిఫ్లెక్షన్ కు ఇంకొక అర్థము ఉన్నది. కాంతి కిరణము అద్దము మీద పడి వెనుదిరిగి పోవుటను రిఫ్లెక్షన్ అంటారు. అనగా అది తననుండి తన తనమును ప్రసరింపచేసినప్పుడే అది రిఫ్లెక్ట్ అవుతుంది. అది ప్రసరించటము లేక స్రవించటము మానినప్పుడు రిఫ్లెక్ట్ అవదు. అనగా అప్పుడు దాని ప్రతిబింబము ఇక్కడ కనిపించదు. అది తన మలినములను సాంద్ర పరచుకొని లేక చిక్కబరచుకొని వాటిని స్రవిస్తుంది. అప్పుడు మాత్రమే అది ప్రతిఫలిస్తుంది.

ప్రతిఫలించటము లేక రిఫ్లెక్ట్ అవటము ఆగి పర్మెనెంట్‌గా ఆగి పోయినది అనగా అది తనలోని మలినములను ఇంక ఏమాత్రము కూడగట్టలేక పోయినది. అది పవిత్రమైనదిగా మారినది అని అర్థము. మనము కర్మబంధము వలన జన్మ పరంపరను పొందుచున్నాము. కర్మ రాహిత్యమైన జన్మ పరంపర పోవును అని అనుకొందుము. అది కరెక్టే అయినను మనము అర్థము చేసుకొనవలసినది ఈ విధముగ ఉన్నది. మనము వచ్చుట లేదు పోవుట లేదు అనుటకు ఈ విధమయిన అర్థమే తీసుకోవాలి. మనము అక్కడనే ఉండి ఇక్కడ రిఫ్లెక్ట్ అవుచున్నాము అని అర్థమయిన మనకు ఏర్పడ వలసిన పర్మెనెంట్ బాడి అక్కడనే ఉన్నది. మరల అది అక్కడకు చేరవలసిన పని లేదు. మనము అక్కడనే ఉన్నాము మన అనుభూతి అక్కడిదే. మనము దీనిని మన అంతర్గతముగనే ఫీల్ అవుచున్నాము. ఈ విషయమును జాగ్రత్తగా అర్థము చేసుకొనవలసి ఉన్నది.)

బొమ్మలో మొదటి సర్కిల్ రెండు భాగములు చేసి క్రిందిభాగము పైభాగమునకు రిఫ్లెక్షన్ అనిరి. ఆ తరువాత ఆక్రింద అనేక విషయములను చూపిరి. అనగా ఆ క్రింద చూపిన విషయములు అన్నియు రిఫ్లెక్షన్ అంతర్భాగములే అని అర్థము చేసుకోవాలి. ఆ తరువాత తరువాత చెప్పెడి

అనేక విషయములు అన్నియు జరుగుచున్నది పైననే కాని మనము క్రింద ఆ క్రింద అని చూపుచున్నాము.

మాస్టరుగారు ప్రతి 'స్పెసిఫిక్' ఆవరణను 'స్పెసిఫిక్ ప్యూర్' ఆవరణగా చేయదలచి అందులకు అవసరమైన పరిస్థితులు గల ఆవరణలను లార్డ్ ఆవరణలో ఏర్పరచినట్లుగా మనకు అర్థమగుచున్నది. అందునిమిత్తమే ముందుగా

"హీలింగ్" - ఆవరణను స్వస్థత చేకూర్చు ఆవరణగా (లేక) ఒక రోగమును మాన్పు ఆవరణగా ను, ఆ తరువాత

"హౌలింగ్" - స్వస్థత చేకూర్చు సాధనము, ఉపాయము ఉన్న ఆవరణను, ఆ తరువాత

"హోలింగ్" - స్వస్థత చేకూర్చు సాధనము, ఉపాయము ఉన్నను ఇంకనూ ఒక మినరల్ గా ఉండి దాని మీద ఎలాంటి ప్రక్రియను మొదలు పెట్టని స్థితి, ఆ తరువాత

హాలింగ్ - ఇవన్నియు జరుపుటకు అవసరమైన ఒక పెద్ద ఆవరణను ఏర్పరచు స్థితిని కలిగించి వాటి రిఫ్లెక్షన్ కలిగించి, అనగా వాటికి మానిఫెస్టేషన్ కలిగించెను. ఇక్కడ అనగా రిఫ్లెక్షన్‌లో హీలింగ్ ఒక్కదానినే చూపుటకు గల కారణము ఏమిటంటే మిగిలిన అన్ని స్థితులు (హీలింగ్, హౌలింగ్, హోలింగ్, హాలింగ్ లు) అన్నియు ఒక్క హీలింగ్ లోనే అంతర్భాగముగ ఉన్నవని అర్థము.

అనగా అక్కడ ఏర్పడ్డ ప్రతి "స్పెసిఫిక్", లార్డ్ ఆవరణలోని పై స్థితులగుండా క్రిందికి దిగివచ్చి తమని తామె వ్యక్త పరచుకొను (మానిఫెస్ట్) స్థితులుగా అయినవి. అనగా ప్రతి మానిఫెస్టెడ్ అస్థిత్వములో తన మూల స్వభావమనకు తొడుగులుగా పైన చెప్పిన హీలింగ్, హౌలింగ్, హోలింగ్, హాలింగ్ అనే స్థితులు ఉన్నవి. ఇది అంతయును మొదటి అసంపూర్ణ సర్కిల్ లో చూపబడినవి.

lent = ఒక చోట ఉన్న దానిని ఇంకొక చోట ఉన్నది ఉన్నట్లుగా



ఉంచుట, తన నుండి తనతనమును ఇంకొక చోటుకు పంపుట

lent one = అక్కడ ఉన్న "స్పెసిఫిక్ వన్" ను లెంట్ ప్రాసెస్ ద్వారా మానిఫెస్టేషన్ లోనికి వచ్చునట్లుగా చేయుట.

రెండవ సర్కిల్‌ను సూచించుచూ "లెంట్ వన్" అని అనినారు. అనగా రెండవ సర్కిల్ అయిన మానిఫెస్టేషన్ ఫీల్డ్ లోనికి పరబ్రహ్మ ఆవరణలో ఏదయితే అస్పష్టతతో అసంపూర్ణతతో, మౌల్డింగ్స్ అవసరమైనదిగా ఉన్నదో అది మానిఫెస్టేషన్ ఫీల్డ్ లోనికి వచ్చినది.

ఈ రెండవ సర్కిల్ రెండు భాగములుగా చూపబడినది.

Non-violent = ప్రశాంత స్థితి

Violent= ప్రచండత్వము ; వడి గలిగిన; వేగవంతమైన ఆవరణ

మొదటి భాగము నాన్-వయొలెంట్ అనగా ప్రశాంత స్థితి. రెండవ భాగము వయొలెంట్ - ప్రచండ వేగము గలిగినటువంటిది. అక్కడ రెండు స్థితులు ఉన్నవి. ఒకటి ప్రశాంత తృప్తి స్థానము. రెండవది వేగవంతమైన స్థానము.

ఒకటి ప్రశాంత స్థితి దాని తరువాత ఉన్న స్థితి వేగవంతమైన స్థితి. ప్రశాంత స్థితి నుండి వేగవంత స్థితి ఎట్లా వచ్చింది.

మొదట లార్డ్ ఆవరణలో ఇండివిడ్యువల్స్ ఏర్పడినప్పుడు అవి తన ఆవరణలో ప్రొలాంగ్ అగుచున్నప్పుడు ఆవరణ వృద్ధిలో ఉండి బోర్డర్స్‌ను ఏర్పరచుకొని ఉన్నది. లార్డ్ ఆవరణలో క్రోర్స్ లెవెల్ క్రమముగా తగ్గుట వలన లేక అధికముగ కుంచించుకొనుట వలన అవి తమ తమ ఆవరణలలో అనేక లెవెల్స్‌ను ఏర్పరచుకొని అక్కడినుండి వైర్ ఎస్కేప్ లుగా లేక లెంట్ లుగా వార్జ్ యూనిట్ లు విశ్వఆవరణలోనికి వచ్చినప్పుడు అక్కడ వయోలెంట్ ఆవరణ ఏర్పడినది. అంతకు ముందు అక్కడ ప్రశాంత ఆవరణ ఉన్నది. అప్పుడు సృష్టి క్రమము మొదలయినది.

ఇక మూడవ సర్కిల్ గా చూపబడ్డ స్థితి రెండవ దాని యొక్క

అంతర్భాగము. అది క్రమేసి తన వయొలెంట్ స్థితిని తగ్గించు కొను స్థాయిని చూపుట జరిగినది.

వయొలెంట్ స్థితిని చూపు సర్కిల్ ను ఒక క్యూబ్ అనుట జరిగినది. క్యూబ్ అనగా త్రీడైమెన్షన్ ఫారమ్. దానినే రూప స్థితిలో స్కేర్ గా టూ డైమెన్షన్ ఫారమ్‌గా చూపుట జరుగును. పిట్యూటరీ ఈ క్యూబ్ లనే ఏర్పరచును. అనగా ఈ క్యూబ్ రూపుదిద్దుకొనుటకు ముందే పిట్యూటరీ ఉండును. వరల్డ్ పిట్యూటరీ వరల్డ్ క్యూబ్‌ను ఏర్పరచును. ఇండివిడ్యువల్ కు ఉన్న పిట్యూటరీ ఇండివిడ్యువల్ క్యూబ్ లను ఏర్పరచును. వయొలెంట్ లోనే పిట్యూటరీ ఉండును. పిట్యూటరీ గురించి చెప్పుకొనునప్పుడు ఆ విషయములు అర్ధమగును.

కాస్మిక్ ఫీల్డ్ ను సూచించు క్యూబ్ ను రెండు భాగములుగా చేసి పై భాగము మరల రెండు భాగములుగా విభజించి అందు పైభాగమును వయొలెంట్ అని ఒక సర్కిల్ గను క్రింది భాగమును ఎబ్బింగ్ అని ఒక సర్కిల్ గను చూపిరి. పై సర్కిల్ నందు వయొలెంట్, కడ్డర్, వార్జ్‌లిమిట్, ప్రైమస్ లిమిట్, క్రింది సర్కిల్ లో హై లోబ్స్ వన్, ఎటెంప్ట్ వన్, ఎనర్జీ వన్, సెండ్స్ వన్, స్టాగ్నెంట్ వన్, లు ఎబ్బింగ్ లో ని స్థితులుగా చూపిరి.

cuddy = ఒక పెద్ద ఓడలో విశాలమైన హాలు ; కూటము

cudder = ఒక పెద్ద ఓడలో విశాలమైన హాలును ఏర్పరచునది.

కూటమును చేయు హాలు, హాలింగ్ అనే పదమునకు సమానము.

Warz lent =

Warz = ఇది పరమాత్మిక్ లెవెల్. అనగా ఆత్మ కంటే పరమయిన స్థితి.

దీనినుండి విడివడిన కొంత భాగమే ఆత్మ స్థితిగా అనేక పిరియడ్స్‌లలో జన్మలను ఎత్తవలసి ఉన్నది. ఇది ఒక ఇండివిడ్యువల్ తనలోని మలినములను



వదిలించుకొనుటకు గాను అది పిరియడ్స్‌గా ఒక స్థితిని కలిగి ఉన్నది. అట్టి స్థితి లెంట్ గా ఈ విశ్వ ఆవరణలోనికి వచ్చినది. ఈ క్రింద ఇచ్చిన దానిని గమనించిన వార్జ్ అంటే ఏమిటో అర్ధమగును. ఒక కళ ఒక జన్మను ఇచ్చును.

**2013 kalas = 1 period** ; ఒక పిరియడ్ లో 2013 లక్షల ధాతు కళలు ఉండును.

**Lacs of lacs of lacs of fourteen thousand millions of periods = 1 Mekaing.**

**Fifteen thousand koti crores million vaise Mekaing = 1 warz.**

ఒక పరమాత్మిక్ ఆవరణలో ఎన్ని జన్మలు ఎత్తవలసిన స్థితి ఉన్నదో దీని వలన తెలియుచున్నది. దీనికంటే ఎక్కువ స్థాయిలు గల స్థితులు డెసిమల్ ఎమ్టీ, ష్రింకెడ్ డెసిమల్ ఎమ్టీ, ఎమ్టీ, ష్రింకెడ్ ఎమ్టీ అనే స్థాయిలు ప్రతి ఇండివిడ్యువల్ కు దాని ఆది స్థితిలో ఉన్నవి. ఇవి అన్నియు ప్రక్షాళన అవవలసిన స్థితులే. క్రింది స్థాయి లో ప్రక్షాళన అవ వలసినది ప్రక్షాళన అయిన తరువాత పైస్థాయినుండి ఇంకనూ ప్రక్షాళన అవవలసినది క్రింది స్థాయిలోనికి దిగును. ఇదియే జన్మ పరంపరకు కారణము. మనయోగము పైస్థాయిని క్రింది స్థాయిని లింక్ చేసి పైస్థాయి లోని ద్రవ్యరాశిని క్రిందికి దిగునట్లు చేయును.

ఇటువంటి పరమాత్మిక్ లెవెల్ విశ్వావరణలో ఒక పెద్ద హాలు (కడ్డర్)లో ఉన్నది. ఇక్కడ అనేక ఇండివిడ్యువల్స్ యొక్క పరమాత్మిక్ అస్థిత్వములు కూటమిగ ఉన్నవి. అవి ఒక్కొక్కటి ఒక లిమిట్ అయినను, అన్నియు కలిసి ఒక పెద్ద లిమిట్ గా ఉన్నది.

primus limit =

prime = ప్రధానమైన ; ఆదిమ మైన, మొదటివి అయిన

prime - us = ప్రధానమైనవి అయిన we లు

primus limit = ప్రధానమైనవి అయిన we లు ఉన్న హద్దులు గల ఆవరణ

ఆదిమ మైన, మొదటివి అయిన we లు ఉన్న హద్దులు గల ఆవరణ

Ebbing = అలల పోటు తగ్గ స్థితి, అలలు కేంద్రములో మొదలయినను అంచునకు వచ్చి అంచును తాకుట వలన వాటి ఉధృతము తగ్గును. అట్టి స్థితి గల ఆవరణను ఎబ్బింగ్ ఆవరణ అన్నారు.

విశ్వావరణలో వయొలెంట్ ఆవరణ, ఒక భాగము గా ఉన్నది. ఎబ్బింగ్ ఆవరణ ఇంకొక భాగముగ ఉన్నది. అదే విధముగ స్థూల విశ్వములో కూడా ప్లాస్మా ఆవరణ అతి వేడిమి ఉన్న ఆవరణ, బాగా చల్ల బడ్డ ఆవరణ, మనము ఉన్న ఆవరణను రెంటినీ గమనించ వచ్చును.

highlobes one =

highlobes = high - low -be -s = పైన వయొలెంట్ లో ఉన్న "ఉయ్" లు క్రమముగా ఎబ్బింగ్ వరకు రాగా అవి క్రమేణా చల్లబడి విస్తృతముగా వ్యాకోచము చెంది కుంచించుకొని మరల కుంచించుకొని ఉండుట వలన వాటిలోని 'హై' స్థాయి, 'లో' తక్కువ స్థాయిలుగా అయినవి. అనగా వార్జ్ స్థాయిలోని లెంట్ వన్ హైలోబ్స్ వన్ గా అయినది. ఇది ఆదిలో ఉన్న 'ఉయ్' స్థాయి కంటే తక్కువ 'ఉయ్' స్థాయి.

attempt one = ఇది తనలోని మలినములను వదిలించుకొనుటకు ప్రయత్నము చేయు స్థాయి. అలలు సముద్రములో ఉన్న వాటిని అలల తో బయటకు నెట్టుటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా హైలోబ్స్ వన్ ఈ స్థాయిలో తనలోని మలినములను వదిలించుకొనుటకు వాటిని కూడగట్టుకొను ప్రయత్నము చేయు స్థాయి. దీనిని ఎటెంప్ట్ వన్ అంటారు.

Energy one = కూడగట్టుకొను ప్రయత్నములో అది ఒక ఎనర్జీ వన్ గా మారినది. అనగా పిట్యూటరీ నుండి బయటకు వచ్చిన క్యూబ్ (లేక) స్కేర్ ఒక సర్కిల్ గా మారిన స్థాయి.

Seconds one = ఇక్కడ తన మొదటి స్థాయి నుండి అంతకంటే తక్కువ స్థాయిలుగా మారిన స్థితి. అనగా ఒక ఆది తత్వము తనకు గల



పరమాత్మిక్ ఆవరణతో అనేక జన్మ పరంపరలను తనలో ఇముడ్చుకొని మొదటగా "నాన్‌వయొలెంట్" స్థాయి నుండి "వయొలెంట్" స్థాయికి (తనలోని పిరియడ్స్ పెరుగుట ద్వారా) వచ్చి అక్కడినుండి ఎబ్బింగ్ స్థాయికి వచ్చి అక్కడ "ఎనర్జీ వన్" అయి ఆ తరువాత తనలో తనకు తానే తన స్థాయికి తక్కువ స్థాయిలను తన ప్రధాన స్థాయి నుండి గౌణ (అప్రధాన) స్థాయిలను ఏర్పరచుకొను స్థాయి. అనగా ఇక్కడ అది తన అసలు స్థితిని శాఖ ఉపశాఖలుగా ఏర్పరచు కొనును. అనగా ఈ స్థాయిలో అటు బ్రహ్మాండము, ఇటు పిండాండము రెంటిలో పైన ఉన్న స్థితులే క్రింద ఉన్న స్థితులు. ఇవి అన్నియు శాఖ ఉపశాఖలు అయి ఉన్నవి. బ్రహాండములో ఉపశాఖలుగా వివిధ పరిపాలకులు పిండాండములో శాఖ ఉపశాఖలుగా అనేక లెవెల్స్ ఉన్న స్థితి. వార్జ్ అనే **100** స్థాయి ఫోర్స్ **10** స్థాయి ఫోర్స్‌లు శాఖలుగా మారుట వలన ఏర్పడిన వాటిని సెకండ్స్ వన్ గా అంటారు.

stagnent one = ఆ విధముగా తనలో ఏర్పడిన స్థాయిలతో అది నిలకడగా ఉన్న స్థితి. ఈ నిలకడగా ఉన్న స్థితి నుండి దాని క్రింది భాగమునకు జీవములను నెట్టుట జరుగును.

Micro prolong = మొత్తము సృష్టి జరుగు ఆవరణను ఒక ఓడ గా భావించిన అందు ప్రతి ఇండివిడ్యువల్ యొక్క "ఉయ్" అను అస్థిత్వము ఒక చిన్న ఆవరణను కలిగి ఉండగా అందుండి అతి సూక్ష్మ భాగము "మైక్రో" అనేది స్టాగ్నెంట్ అయిన "ఉయ్" నుండి విడివడి జన్మ పరంపరను కొనసాగించును.

మిగతా ....... మా రాబోవు సంచికలో

# యోగి - యోగ్యత

యోగి కి ముఖ్య లక్షణము నిరంహంకారత్వము. యోగము అభ్యాసము చేయుట ఒక్కటియే చాలదు. దానికనుగుణముగ ఆయన ప్రవర్తన ఉండవలయును. యోగము చేయు ప్రతి వాడు ఎంతో కొంత ఉన్నతిని పొందుచునే ఉండును. ఆ ఉన్నతి తను చేయు అనుష్ఠానమును బట్టి వచ్చును. మన యోగము ఏమి చెప్పుచున్నదంటే మానవ నిర్మాణమే ఎన్నో అద్భుతముల సమాహారము. మనిషి ఆధ్యాత్మికముగా ఎదుగుచున్నాడు అనగా తనలో అంతర్భాగముగ దాగి ఉన్న అద్భుతములను తన ప్రయత్నముతో బయటికి లాగుట జరుగుచున్నది అని అర్ధము. కేంద్రస్థితమై, విడదీయ శక్యము కాని బంధములతో ముడిబడి అంతరాంతరములలో దాగి ఉన్న వాటిని తన ప్రయత్నముతో వాటిని బాహ్యమునకు తెచ్చుట యోగ మార్గములో ఉన్నతిని పొందు ప్రయత్న విధానము. అవి కేంద్రమునుండి పరిధి మీదకు వచ్చు ప్రయత్నమే యోగము. అవి ఎంత బాగా బయటకు వచ్చి పోయిన అంత ఉన్నతిని పొందినట్లుగా భావించాలి. అవి బయటకు వచ్చినందులకు సంతోషించాలి. అవి బయటకు వచ్చినట్లుగా తెలియుట కొరకే వాటి ఉనికి బాహ్య ప్రపంచములో అద్భుతములుగా ప్రకటిత మగును. వాటిని అంటి పెట్టుకొని బాహ్యము దాకా వచ్చిన వాటిని వదిలి పెట్టక అంటి పెట్టుకొని వాటిని వాడు కొనుట మన దౌర్భాగ్యము. వాటికి లోనగుట మన యోగ ప్రక్రియకు ఉన్నతికి ఆటంకము.

మనము పైన చెప్పుకున్న విషయములను గమనించు సాధకులు బహు స్వల్పము. ఎక్కువ మంది వాటి ఆకర్షణలో మునిగి ఆస్వాదించుచు ఆనందించువారే.

శ్రీ రామకృష్ణ పరమహంస జీవితములోని ఒక చిన్న సంగతి ని మనము ఇక్కడ ప్రస్తావించుట అవసరము.



రామకృష్ణులకు కాళికా మాత పూజ నిమిత్తం తోట లోనికి వెళ్ళి పూలు కోసుకొనుట అలవాటు. ఒక రోజు వారు తోటలోనికి వెళ్ళి పూలు కోసుకొనుచుండగా అక్కడ ఉన్న నందివర్ధన పూలను చూచి ఈ పూలు అమ్మవారిని అలంకరించుటకు చాల బాగున్నవి. ఇవే పూలు గులాబి రంగులో ఉంటే ఎంత బాగుండేదో అని అనుకున్నారు. వారు ఆరోజు నందివర్ధన పూలను కోసుకొని వెళ్ళి అమ్మవారిని పూజించిరి.

ఆ మరుసటి రోజు వారు యదావిధిగా పూల తోట లోనికి వెళ్ళి పూలు కోయుచుండగా నందివర్ధన చెట్టు వద్దకు రాగానే ఆ చెట్టు గులాబి రంగు పూలను పూయుట చూచి ఆశ్చర్యబడిరి. ఏమిటి ఇలా జరిగింది అని ఆలోచించుకున్నారు. అప్పుడు వారికి నిన్న జరిగిన సంఘటన గుర్తుకు వచ్చినది. అయ్యో నా అనాలోచిత చింతన ఎంత పని చేసినది అని బాధపడిరి. నా ఆలోచన ఆ చెట్టు యొక్క సహజ లక్షణమును మార్పు చేసినది కదా! అని బాధపడిరి. నావలన విశ్వ ప్రణాళికలోని నిర్మాణ సూత్రములలో మార్పు జరిగినదని వాపోయిరి. అంతియే కాని నాగొప్పదనముతో నేను ఒక అద్భుతమును ఏర్పరచగలిగినాను అని అనుకొనలేదు. రాగ రహిత సాధకుని ఆలోచనలు రామకృష్ణుని ఆలోచనల మాదిరిగా ఉండవలయును.

తను తన ప్రమేయముతో విశ్వ ప్రణాళికను అడ్డుకొనుట మంచిపనికాదు. సాధకునికి పనికిరాదు.

సాధకుడు తన జాతక చక్రము ప్రకారము తన జాతకము నడచిన చాలును అని మాత్రమే భావించవలయును.

సాధకుడు తనకు నియోగించిన ధర్మమును మాత్రము తాను నిర్వర్తించ వలయును అని మాత్రము అను కొనవలయును.

తన జీవన ప్రణాళికలో ఎలాంటి కాస్మిక్ మెమొరాండమ్ కు వ్యతిరేకముగ తను నడచుకొనునట్లు ప్రవర్తింపరాదు.

ప్రతి సాధకుడు తన గురువును అనుసరించుచూ తన జీవితమును మలచుకొనవలయును.

# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

**జానపాటి నారాయణమూర్తి**

**గతసంచిక తరువాయి . . . . . .**

వీరిని మాష్టరుగారు స్వయముగా యోగములో చేర్చుకొనిరి. పిడుగురాళ్ళ పంతులుగారు ఆ విషయమును గుర్తించిరి. ఇలాంటిసందర్భము అందరికీ జరుగదు. మనము అందరము యోగములో చేరుతాము, కానీ మాష్టరుగారు చేర్చుకొనుట అనేటటువంటిది ఒక ప్రత్యేకమైన సందర్భము. అది ప్రతి సాధకునికి వారి వారి యోగ్యతను బట్టి జరుగు ప్రక్రియ. దీనినే ఫైనల్ ఇనీసియేషన్ అంటారు. ఈ ఫైనల్ ఇనిసియేషన్ అనేది ఎవరికి వారికి, వారి గురువుకు మాత్రమే తెలియునట్లు జరుగు ప్రక్రియ.

అప్పటిలో మాస్టరుగారి ఫోటోను గురువు ఇస్తేనే వాళ్ళు సాధనామందిరములో పెట్టుకునేవారు. గురువు ఆ ఫోటోను తన హృదయమునకుహత్తు కొని ఆ పోటోలో ఉన్న మాష్టరుగారి రూపమునకు ప్రాణ ప్రతిష్ట చేసినట్లుగా భావన చేసుకొని, ఫోటోను పొందవలసినవ్యక్తి యొక్క అర్హతలను గమనించి ఇచ్చెడివారు. ఒకఫోటో నుండి 7గురుసాధకులు రిసీవ్ చేసుకొనగల ప్రాణధార ఆఫోటోకుఉంటుంది. సత్తెనపల్లిలో ఒక వ్యక్తి ఒకసారి చెత్త కుప్పమీద మాష్టరుగారి ఫోటోను చూచిన వెంటనే రెండుచేతులు లాగినట్లుగా అయి నమస్కారము వచ్చినది. అతను ఆ ఫోటోను తనింటికి తీసుకువెళ్ళి తన దేముడు గదిలో పవిత్రముగా ఉంచినాడు. ఆతరువాత ఆయన ఈయోగములో చేరిన విషయము ఇంకొకటి నేను విన్నాను. గురువు అనుజ్ఞ లేకుండా మాష్టరుగారి ఫోటోను తన సాధనా మందిరములో పెట్టుకొని ఇబ్బంది పడిన సందర్భము గత ప్రచురణలలో మనము తెలుసుకొని ఉన్నాము.



వీరు అస్థిరచిత్తులై ఉన్నవిషయమును గురించి ఆదిలక్ష్మమ్మ గారు పంతులుగారిని అడుగగా అతను పెడసరితనమును వదలి,నన్ను, ఈయోగమును, అనుసరించుటకు అంగీకరించి, పిడుగురాళ్ళ వచ్చి ఉంటే అప్పుడు వానికి నయమవుతుంది అనిఅన్నారు. అప్పటికి తిరిగి నరసరావుపేట వెళ్ళిపొయారు. విశాఖపట్టణము వెళ్ళాలా, లేక ఇంకెక్కడికైనా వెళ్ళాలా అనే సమయములో గార్లపాటి కరణంగారు, పిడుగురాళ్ళ పంతులుగారి బంధువు అయిన గార్లపాటి చెన్నకిష్టయ్యగారు, వారి ఇంటికి వచ్చినప్పుడు ఆయన పిడుగురాళ్ళ పంతులుగారి దగ్గిరకు వెళ్ళి చూపించండి అనే సలహాను అనుసరించి మరల పిడుగురాళ్ళ వెళ్ళటము జరిగినది. అప్పుడు నరసరావుపేటలోని జంగాలపల్లి పున్నయ్యగారు(యోగసాధకులు) వీరిని పిడుగురాళ్ళ తీసుకొని వెళ్ళటము జరిగినది. అప్పుడు వీరితోపాటు వీరి అన్నయ్య సూర్యనారాయణగారు, వీరి బావమరిది భృగుబండ రామారావు గారు, ఆదిలక్ష్మమ్మగారు వెళ్ళినారు. యోగములో చేరుతావా అని పంతులుగారు అడుగగా అందుకేగా వచ్చాను అని అనటమువలన పంతులుగారు పెట్టిన కండిషన్ నెరవేరినదైనందున అప్పుడు వీరికి ట్రీట్‌మంట్ మొదలుపెట్టినారు.

అవి 1948 డిసెంబరు కాన్ఫరెన్స్ జరుగుచున్న రోజులు. ఆరోజులలో ఇప్పటిమాదిరిగా కాన్ఫరెన్స్‌కు వచ్చిన వారికి బస, భోజనఏర్పాట్లు ఆశ్రమములో ఉండేవికావు. సాధకులఇండ్లకు పురమాయించుకునేవారు. వీరికి చంద్రగిరి రాఘవయ్యగారి ఇంట్లో ఏర్పాటు చేసినారు. ఆదిలక్ష్మమ్మగారికి ఆరోజు రాత్రి అసంతృప్తిగా "మా ఆయన ఆరోగ్యము పంతులుగారి వల్ల సరియగునా లేదా" అనే సందేహము కలిగినది. మరునాడు ఆశ్రమానికి వెళ్ళగానే పంతులుగారు ఆమెతో "నేను నీ భర్తను సరిదిద్ద గలనని నమ్మకము వుందా లేదా? అని అడిగినారు. అప్పుడు ఆమెకుగల సందేహము తొలగిపోయి పోయి

విశ్వాసము ఏర్పడినది. ఆరోజు వీరిని, ఆదిలక్ష్మమ్మగారిని, ఆమె అన్నగారు అయిన భృగుబండ రామారావుగారిని, యోగములో పంతులుగారు చేర్చుకొనిరి.

ఇనీసియేషన్ సమయములో పంతులుగారు ఒంగోలు మాష్టరుగారు ఇచ్చిన ప్రేయరు చెప్పగానే వారిప్రమేయములేకుండా గురువుగారికి (పిడుగురాళ్ళ పంతులుగారికి) సాష్టాంగ నమస్కారముచేయుట జరిగినది. ఒకటి రెండు సంవత్సరములలో క్రమముగా సంపూర్ణ ఆరోగ్యము వచ్చినది. వీరికి వారి గురువుగారితో 12 సం॥ స్థూల అనుభవము మాత్రమే ఉన్నది. అతి తక్కువ కాలములోనే వారి గురువుగారు వీరిని అత్యున్నత స్థితికి మలచగలిగిరి. అది వీరి అదృష్టముగా భావించెడివారు.

వీరు ప్రతి గురువారము పిడుగురాళ్ళ వచ్చి గురువుగారితో గడిపెడివారు. మళ్ళీ గురువారము వచ్చేలోపల గురువుగారు వీరిని నరసరావుపేట వెళ్ళి కలిసెడివారు. ఇది వారి గురు శిష్య బాంధవ్యము. మాష్టర్ సి.వి.వి. గారికీ వారి గురువు గారికి భేదములేదు అనే విశ్వాసముతో ఎల్లవేళలా ఉండేవారు. పిడుగురాళ్ళ పంతులుగారు, అందరు సామాన్యముగా అనుకునే పంతులుగారుకాదని, మాష్టర్ సి.వి.వి. గారే పంతులుగారనే స్థూల రూపములో యోగ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారని వారి పరిపూర్ణ విశ్వాసము. పంతులుగారు అప్పుడప్పుడు చెప్పిన వారి అనుభవాలు, వారి గురువు(యం.న్) గారిని గురించి చెప్పే అనుభవాలు, మనసులో పదిలపరచుకొని తన సాధన కొనసాగించెడివారు.

పిడుగురాళ్ళ పంతులుగారికి వారిగురువుగారు చెప్పిన ముఖ్యవిషయము ఈ క్రింది విధముగా ఉన్నది.

"నాయనా బసవా! నీకు పెద్ద గురుతరమైన బాధ్యత అప్పచెబుతాను. చాల జాగ్రత్తగా ఉండాలి. నీ ఏమరపాటు వల్ల పతనమయ్యావో, ప్రపంచానికి



అధోగతే! నీవు యోగా స్కూలు బాధ్యతను చక్కగా నిర్వహించాలి. తొందరపడవద్దు. సాధకులందరనుకలుపుకొని పో, తరతమబేధము లేకుండా అందరిని డెవలప్ చేసుకుంటూపో. నీకు నా అండ ఎప్పుడూ ఉంటుంది."

పైవిషయమును ఎల్లప్పుడూ గుర్తుంచుకొనేవారు. వారికి వారి శిష్యుల యెడ ఎలాంటి బేధభావము ఉండదు. వారు ఎల్లప్పుడూ ప్రతి శిష్యుని పురోగతి గురించి మాత్రమే ఆలోచించెడివారు. శిష్యునికి ఇవ్వవలసిన కోర్సును ఇచ్చేముందు టెష్టు పెట్టుకొని మాత్రమే ఇచ్చెడివారు. టెష్టులో నెగ్గుట శిష్యుని కర్మ ప్రక్షాళన పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. ఈనియమమును పాటించకుండా శిష్యుని డెవలప్ చేయాలి అనే ఆతురత పనికిరాదని వారిగురువుగారు చెప్పిన "తొందర పడవద్దు" అనే నిబంధన వలన తెలియుచున్నది. ఈ విషయమును తూ.చ. తప్పక పాటించెడి వారు. శిష్యుడు ఒక కోర్సు అయిపోయినది తరువాతి కోర్సు ఇవ్వమని అడిగిన వెంటనే మరియొక కోర్సు చెప్పెడి వారుకారు. మనము అడిగిన తరువాత మనకు ఇంకొక కోర్సు ఇవ్వాలి అనే ఆలోచన వారికి ఇన్ట్యూషన్గా రావాలి, వారు టెష్టు పెట్టుకోవాలి, ఆ టెష్టులో సాధకుడు నెగ్గాలి అప్పుడు అతనికి ఆకోర్సు ఇవ్వటము జరుగుతుంది. కోర్సు విషయమేకాక, ఏదైనా ఒక సలహా అడిగినా "ఇప్పుడేగా అడిగావు" అని అనేవారు. వారిని అడిగిన తరువాత వారు సలహా చెప్పేవరకు వేచి ఉండవలసినదే. అట్లుకాక మన ఆలోచన ప్రకారం చేస్తే ఎందుకు తొందర పడ్డావు అనేవారు. అప్పటికి మన ప్రకారం కరెక్ట్ అనిపించినా కాలాంతరమున అట్లు చేయుట తప్పు అని చాలా సందర్భములలో ఋజువు అగుట చాలామంది శిష్యులకు అనుభవమే. గురువును అనుసరించుట చాలా కష్టము. ప్రతి క్షణము మన సిన్సియారిటీ, పంక్చ్యువాలిటీ, ఒబీడియన్స్ లకు పరీక్ష గురుముఖముగా జరుగుచునే యుండును.

సాధకులందరితో మైత్రీ భావముతో వ్యవహరిస్తూ వారి ఆధ్యాత్మిక వికాసమునకు తోడ్పడెడివారు. “కలుపుకొనిపో” అని అన్నవారి గురువుగారి మాటను వారు పాటించిరనుటకు వారి శిష్యుల మయిన మేము అందరము సాక్షులమే. వారు పిడుగురాళ్ళ యోగాస్కూలును నడుపు కాలమునకానీ ఆతరువాతి కాలములో కానీ వారివద్దకు వచ్చెడి వారి శిష్యులకు, వారి గురువుగారివద్ద చేరిన తోటి సాధకులకు, ఇతరుల వద్ద చేరి వారి సలహా సంప్రదింపులకు వారి వద్దకు వచ్చిన వారినీ ఎంతోమర్యాదగా పలకరించి, ముచ్చటించి, వారికి అవసరమైన సూచనలను ఇచ్చెడివారు. వారు వాటిని పాటించుట పాటించకపోవుట, పాటించి పరతత్వ అనుభవమును పొందుట వారివారి కర్మబంధమును అనుసరించి ఉండును.

వీరు యోగసాధన మొదలుపెట్టిన తరువాత రెక్టి ఫికేషన్ జరిగి సంపూర్ణ ఆరోగ్యము చేకూరెను. పిడుగురాళ్ల పంతులు గారు వీరిని అమితముగా ప్రేమించెడివారు. వీరు పంతులుగారిఎడ భక్తి, గౌరవ, మర్యాదలతో మెలిగెడివారు. పంతులుగారిలోమాష్టరుగారు ఉండి వారిని నడిపించుచున్నారనే నమ్మకము వారిజీవితాంతము వరకు విడువకుండిరి. వారు అన్నివిధముల వారిగురువుగారి అడుగుజాడలలో నడిచిరి.

పంతులుగారు వంటరిగా ప్రయాణించెడివారు కారు. ఎప్పుడూ ఎవరినో ఒకరిని వెంట పెట్టుకొని వెళ్ళేవారు. ఎక్కువగా వీరిని వారితో పిలుచుకొని వెళ్ళేవారు. అప్పుడు ఎన్నోయోగవిషయములను తెలిపెడివారు. అది వారి అదృష్టముగా చెప్పెడివారు. యోగసాధకులు ఎవరైనా మీ ఇంటికి వస్తే నేను వచ్చా ను అని అనుకో అని పంతులుగారు వారితో ఒకసారి చెప్పారుట. అప్పటినుండి యోగసాధకులనిన వారుచూపెడి ఆప్యాయత ఇంత అంత అని చెప్పలేము. నరసరావుపేట మీదిగా పిడుగురాళ్ళ వచ్చేసాధకులు కాన్ఫరెన్సుకు వచ్చేటప్పుడు, కాన్ఫరెన్సునుండి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగ



నరసరావుపేటలో వీరి ఇంటిలో దిగి కనీసము ఒకరోజయినా ఉండి కాన్ఫరెన్స్ కబుర్లు చెప్పుకొని వెళ్ళే వారు. పంతులుగారు నరసరావుపేట వచ్చినప్పుడు వీరి ఇంట్లోకాని లేక వీరి బావమరిది అయిన భృగుబండ రామారావు గారి ఇంట్లో కానీ నరసరావుపేట లోని సాధకులందరు కలిసి యోగము చేసుకొనెడివారు.

వీరు జీవితములో ఎన్నో ఒడుదుడుకులను కుటుంబ పరముగా, వ్యాపారపరంగా, ఆర్థిక పరముగా చాల అనుభవములనుపొందిరి. అందువలన వ్యావహారికముగా చాల ఖచ్చితముగా ఉండెడివారు. నాకు వారికి యోగములో చేరినతరువాత వ్యాపారపు లావాదేవీలు వచ్చినవి. వారి వద్ద డబ్బు పుచ్చుకొనేటప్పుడు వారు లెఖ్ఖపెట్టి నాకు ఇచ్చినారు. నేను మరల లెఖ్ఖ వేయకుండ బాగ్ లో పెట్టుకొనుచుండగా నీవు లెఖ్ఖ వేసుకొని సరిగ ఉన్నతరువాతనే బాగ్‌లో పెట్టుకో అని చెప్పి నేను లెఖ్ఖవేసు కొనేంతవరకు నన్ను గమనించుచూ ఉండి ఆతరువాత పద్దు పుస్తకములో వ్రాసి సంతకము తీసుకొనే వరకు ఇంకొకపని చూచెడివారుకారు. నన్ను దత్తు తీసుకున్న జానపాటి రామలింగయ్య గారు నేను యోగములో చేరకముందు ఎప్పుడో ఒకసారి మానాన్నగారికి అవసరమై చేబదులుగా ఒక రు.50/- వారిని అడుగగా నిర్మొహమాటంగా మనది యోగమిత్ర బంధము దీని మధ్యలో ఆర్థికలావాదేవీల వలన ఈ బంధము చెడిపోకూడదు అని చెప్పినారుట. మాగురువుగారితో కలిసి ఎన్నోసార్లు ప్రయాణము చేసినాను. ప్రతిసారి ప్రయాణానికి ముందు కొంతడబ్బు నాచేతికి ఇచ్చేవారు. వారి నిమిత్తము అయిన ఖర్చు పోగా మిగిలిన దానిని వారికి ఇచ్చేవాడను.

వీరు వీరి గురుపరంపర అయిన పిడుగురాళ్ళ పంతులుగారిని, ఒంగోలు మాష్టరుగారిని, కుంభకోణం స్వామివారిని, ఎప్పుడూ, )తను చేసే ప్రతిపనిలో తలచుకుంటూ ఉండుట వీరి అలవాటు. వీరు 1.ధౌవతి,

2.బనియను, 3.లాల్చి ; 1.వాచి, 2.కండువా 3. గొడుగు ; వీరి లాల్చి కి మూడు గుండీలు, వీరు తినే టిఫిన్ మూడు ఇడ్లీ కానీ, మూడు అట్టు కానీ, ప్రతి మూడింటిని ధరించేటప్పుడు పై ముగ్గురిని తలచుకుంటూ చేసేవారు.

వీరి వృత్తి కలప వ్యాపారము. 100సం॥ లనుండి వారి కుటుంబమునకు ఇదే వ్యాపారము. వీరి కలప అడితీలో కలప, బంగళాపెంకు, నాపరాయి, కట్టుబడి సున్నం, సిమెంటు, అమ్మెదరు. వీరు నెంబర్ 1 ఎక్కువగా చేసెడివారు. రోజులో 8 నుండి 10 గంటలు సాధనలో గడిపెడివారు. వీరు వ్యాపారము చేసేరోజులలో ఉదయము పూట ఇంటివద్ద, సాయింత్రము పూట అడితిలోజనరల్ ప్రాక్టీస్ చేసుకొనెడివారు. రాత్రి ఇంటికి వచ్చిన తరువాత స్నానాదికములు ముగించుకొని మరల సాధన చేసుకొనెడివారు. అడితీలో ఉండగా సమయము దొరికినప్పుడల్లా సాధనలో గడిపెడివారు.

పంతులుగారు "మనవాళ్ళు భగవద్గీతకు నూతన అర్ధము చెబుతారు" అని అనేవారుట. వీరికి భగవద్గీతలోని శ్లోకములుచాలావరకు కంఠోపాఠము. అడితీలో వీరి టేబులు మీద కాశీనాధుని నాగేశ్వరావు పంతులుగారి భగవద్గీత ఉండెడిది. అడితీకి వచ్చిన సాధక మిత్రులకు, వారి కష్టమర్లకు వారివారి అర్హతను, ఆద్యాత్మిక పురోగతిని, అవసరమును బట్టి భగవద్గీతలోని శ్లోకములను చదివి అర్ధమును, తగిన సామాజిక విశ్లేషణను చెప్పెడివారు.

ఒక రోజు నేను, వారు అడితీలో మాట్లాడుకొను చుండగా, ఒక కష్టమర్, షుమారు 55సం॥లు ఉన్న వారు, తేజోమయ ముఖ వర్చస్సు గలవారు, నాపరాయి కోసము వచ్చారు. ఆయనతో మాట్లాడుచూ ఆయనను మెల్లెగాఆధ్యాత్మికము వైపు మరల్చి, ఆయనను మీరు చేసుకునే అనుష్టానమును మరల మొదలు పెట్టండి అని వీరు చెప్పుట, ఆయన టాపిక్ ను మారుస్తూ ప్రాపంచికము వైపునకు సంభాషణను తెచ్చుట, వీరు మరల సంభాషణను



ఆధ్యాత్మికము వైపునకు మరల్చి అనుష్టానమునుమొదలు పెట్టమని చెప్పుట జరుగుచున్నది. ఇది అంతయు నేను గమనించి ఉండబట్టలేక ఆకష్టమర్ వెళ్ళిన తరువాత వీరిని ఎందులకు మీరు ఆయనను అన్నిసార్లు అనుష్టానము గురించి పదే పదే చెప్పినారు. ఎప్పుడూ మీతో ఉండి, మిమ్ములనుఅనుసరించే మాకు ఈవిధముగా చెప్పటము నేను చూడలేదు అనిఅడిగాను. అందులకు వారుచెప్పిన సమాధానము ఈ విధముగా ఉన్నది. "అతని ఆయుర్దాయము ఎంతోకాలము లేదు అందువలన అంత శ్రద్ధ తీసుకొనుట జరిగినది" అని సమాధానము చెప్పిరి. కొన్ని నెలల తరువాత అడితీ లో ఒక సారి నేను ఉండగనే ఆకష్టమర్ కుమారుడు సిమెంటు కొనుటకు వచ్చినప్పుడు వారి సంభాషణను బట్టి ఆయన ఈమధ్యనే చనిపోయినట్లుగా అర్ధమయినది.

నరసరావుపేటలో దేముడి పీటమీద సాధకులు పెట్టిన డబ్బులను వారు అడితీకి వెళ్ళేటప్పుడు, వారి అడితీ డబ్బులతో కలుపకుండగా విడిగా అడితీకి తీసుకొనివెళ్ళి యోగాస్కూలు ఖాతాలో జమ వ్రాయించి పిడుగురాళ్ళ వెళ్ళేటప్పుడు తీసుకొనివెళ్ళి దేముడుపీట మీద పెట్టేవారు.

వారు సాధకులకు వచ్చే అనుభవములకు ఎంతో విలువ ఇచ్చెడివారు. ఆ అనుభవములను బట్టి సాధకుల ఆధ్యాత్మిక పుతోగతిని గమనించి ఆవిషయములను బాగా గుర్తు పెట్టు కొనెడివారు. సాధకులు మర్చిపోయినను, సందర్భానుసారముగా సాధకుల అనుభవములను గుర్తు చేసెడివారు. ప్రతి సాధక మిత్రుని యోగ క్షేమములను అడిగి తెలుసుకొని జ్ఞాపకముంచుకొనుట వారి ప్రత్యేకత. సాధకుని యోగ క్షేమములనే కాక సాధకుల బంధు మిత్రుల యోగ క్షేమములను కూడా విచారించి తెలసు కొనెడివారు. దీనివలన సాధకులయెడ వారికిగల ఆప్యాయత, ఆనురాగము, వారి ఆద్యాత్మిక పురోగతి మీద వారికిగల శ్రద్ధ అర్ధమగును.

పిడుగురాళ్ల పంతులుగారు, ఆదిలక్ష్మమ్మగారికి కలలోకనబడి "అమ్మా! ఇక నేనువెళ్ళి పోవుచున్నాను, చెప్పిపోదామని వచ్చాను"అని అన్నారు. ఆదేరోజు వీరు పిడుగురాళ్ళ వెళ్ళి పంతులుగారికి ఇచ్చుటకు కొంత డబ్బును ఏర్పాటుచేసుకొనిరి. తెల్లవారగనే పిడుగురాళ్ళ వెళ్ళుటకు బయలుదేరవలసివున్నది. వీరు బయలుదేరేలోపల పంతులుగారు దేహమును చాలించినట్లుగా వెంకటకోటయ్య గారి ద్వారా కబురు వచ్చినది.

పిడుగురాళ్ళ పంతులుగారు 1960 ఏప్రియల్ 17వ తేదీన శరీరమును చాలించిరి. కుంభకోణం స్వామి వారు మరల బ్రతికిన ట్లుగా వీరు కూడా మరల బ్రతికెదరని మూడురోజులు ఉంచిరి. అట్లుజరుగలేదు. శరీరము వాసన వచ్చుచున్నది. సహ సాధకులు జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారిని గురువుగారి ప్రాణము తిరిగి వచ్చుట కొరకు ఏదయినా కోర్సు చేయమని అడిగిరి. వీరు అట్లు చేయుటకు "నాకు ఆ విధముగా చేయమని ఎప్పుడూ చెప్పలేదు కదా!'' అని సందేహించుచు అయినప్పటికీ వారిపద్ధతిలో వారు అందరినీసమావేశపరచి, కండ్లు మూసుకొని సంకల్పము చేసుకొనుచుండిరి. ఎంత సేపటికి వీరు 'నేమ్' చెప్పుటలేదని ఒక్కొక్కరుగా లేచిపోయిరి. వీరు నామము చెప్పుటకు నిశ్చయించుకొని అందరి పరిస్థితిని గమనించుటకు కండ్లు తెరవగా అక్కడ ఒక్కరుకూడాలేరు. అందువలన వారు సంకల్పించిన సంకల్పమునకు భగవంతుని సహకారములేదని అర్ధముచేసుకొని ఆ ప్రయత్నమును విడనాడిరి.

......మా రాబోవు సవంచికలో



# మిత్ర వాక్యములు

♦ ధ్యాన నిష్ఠ యందు నియమము తప్పకుండుట అవసరము. జపమును గాని ఆధ్యాత్మిక సాధనలు గాని ప్రతి దినము క్రమము తప్పక నియమానుసారముగ చేసి కొనుచుండుము. అటుల నియమము తప్పక గావించెడి సాధన వలన లభ్యమగు ప్రతి ఫలము అమోఘమైనది. నీవు అమృతత్వమును బడయగలవు. అంతటితో కోరికలన్నియు నంతముమలగును. నీవు నిత్య తృప్తి(శాశ్వతానందం) గల వాడవగుదువు.

♦ ప్రతి దినము అరగంట మొదలు కొని 3 గంటలవరకు క్రమముగ వృద్ధి చేసుకొనుచు, మనసు నేకాగ్రము కావించి ధ్యానము గావించుచూ తప్పక భగవధ్యానమందుండుము. సోమరితనము చే ఒక్క దినమును తప్పి పోకుము. సోమరితనము (ఆలస్యము) యోగాభ్యాసికి ఘోర శత్రువు. నీ జీవిత పరిమాణము మిక్కిలి కొంచెము. కాలమా పరిగెత్తుకొని పోవుచున్నది. ఆధ్యాత్మిక మార్గమునందలి అంతరాయములా లెక్కకు మిక్కుటములు. వాటినన్నిటి నొకదాని వెంట నొకదానిని ప్రయత్న పూర్వకముగను, ఆంతరిక ధ్యానము వలనను జయించుము. నీవు నిష్కపటివై, అభ్యాసనా పరుడివై యుంటివేని నీ అంతరాత్మనుండియు, బాహ్య ప్రపంచము నుండియు, నక్షత్రమండలముల యందుండు వారల నుండియు, ప్రపంచమునందన్ని చోట్ల నక్కడక్కడ నివసించుచున్న జీవన్ముక్తులనుండియు, మన యోగ సీనియర్ సాధకులయిన పరమ పురుషులనుండియు పలు రీతుల నీకు సహాయము చేకూరును.

♦ ఉదయమున, అపరాహ్ణమున, సాయంత్రమున, రాత్రులయందు దినమునకు నాలుగు పర్యాయములు నీవెట్లు భుజించుచుందువో అదే విధముగ భగవత్ సాక్షాత్కారము నచిరకాలమున గాంచనెంచితివేని, దినమునకు నాలుగు పర్యాయములు భగవధ్యానమును క్రమానుసారముగ నియమము తప్పక చేసికొనుచుండవలయును.

సేకరణ సవరణ.

జె. నారాయణ మూర్తి

## మాస్టర్ సి.వి.వి. యోగా సెంటర్ విజయవాడ వారు ది.29-5-2014 గురువారం నూతన యోగా సెంటర్ భవనమును ప్రారంభోత్సవం చేసారు.

ఈ సెంటర్ అడ్రస్ : మాస్టర్ సి.వి.వి. యోగా సెంటర్
డోర్ నెంబర్ 6-92 గుమ్మడి టవర్స్ వెనుక
కరన్సీ నగర్ దగ్గర, రామవరప్పాడు,
విజయవాడ-521108

యోగా సెంటర్ నూతన భవనం ప్రారంభోత్సవం యోగా సెంటర్ వ్యవస్థాపకులు శ్రీపాంచాలవరపు పురుషోత్తం గారిచే చేయబడినది.

మాస్టర్స్ ఆరా రూం - శ్రీకొత్త సుబ్బారావు- చినకాకాని వారిచే ప్రారంభించబడినది.

ఆఫీస్ రూం మరియు మాస్టర్స్ హోమియో వైద్యాలయం శ్రీ సి.యల్.యన్. మూర్తి (పిఠాపురం) గారిచే ప్రారంభించబడినది.

ముఖ్య అతిథి శ్రీపి.యస్.ఆర్. శర్మ గారి ప్రవచనము అందరికి సంతోషమునిచ్చినది.

యోగా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమములో షుమారు 200 మంది యోగ సాధకులు పాల్గొని ఆ తరువాత జరిగిన ప్రార్థనా సమావేశములలో మరియు మే కాల్ డే సమావేశములలో పాల్గొని మాస్టర్ సి.వి.వి. దివ్య ఆశీస్సులు పొందిరి.



## పిడుగురాళ్ళ యోగా స్కూల్ - ప్లాటినమ్ జుబ్లీ ఫంక్షన్

(యోగా స్కూల్ ప్రారంభించి 75 సం॥ పూర్తి అయిన సందర్భంగా)

గతసంచిక తరువాయి . . . . . .

పి.యస్.ఆర్.శర్మ గారు పిడుగురాళ్ళ యోగా స్కూల్ గురించి ఈ ఫంక్షన్ సందర్భముగా చెప్పిన విషయములను ఆ రోజు రికార్డు చేసి నాము. వారు చెప్పిన మాటలను ఇక్కడ యదాతధముగా ఇచ్చుచున్నాము

నేను 1933లో పుట్టాను. నాకిప్పుడు 81వ సంవత్సరము నడుస్తున్నది.ఈ యోగా స్కూలు 1939లో ప్రారంభమయినది. నా కప్పుడు 6 సంవత్సరముల వయస్సు. నాకంటే యం.బి.యస్ గారు 25 సం॥ పెద్ద. 1939వ సం॥ వరకు యం.బి.యస్ గారు, ఆయన భార్య, ఆయన తమ్ముడు రాజారావు, ఆయన భార్య, మా పెద తండ్రి, మా అమ్మమ్మ, అందరూ నేను పుట్టేటప్పటికే యోగం చేసుకుంటున్నారు. నేను ఈ యోగ సముదాయంలోనే పుట్టాను. నాకు ఊహ తెలిసేటప్పటికే చాలా మంది మారెళ్ళ ఆంజనేయులుగారి వద్దకు ట్రీట్‌మెంట్ కొరకు వచ్చే వాళ్ళు.

యం.బి.యస్. గారు ఉద్యోగ ప్రయత్నములు చేస్తుంటే వేరే ఉద్యోగం ఎందుకు, నేనే ఉద్యోగం ఇస్తానన్నారుట.

మాచర్ల, గురజాల, దాచేపల్లి నుండి ఒంగోలు వస్తున్న సాధకులను చూసి ఒంగోలు మాస్టరుగారు అంత దూరం నుండి వస్తున్నారా! ఇక ఇంత దూరం రానక్కరలేదు, అక్కడనే ఒక సెంటర్ ను ఏర్పాటు చేస్తాను, అక్కడనే పంతులుగారుంటారు, మీకు కావలసిన సహాయము చేస్తారు అని అన్నారుట.

పిడుగురాళ్ళలో చెరువుకు వెళ్ళే దోవలో చంద్రగిరి రాఘవయ్యగారి ఇంట్లో మా అన్న గారు ఉండేవారు. మొదట అక్కడనే సాధకులందరూ కూర్చునే వారు. అప్పటికే ఒంగోలులో చేరినవాళ్ళు దాచేపల్లి పద్మనాభం, నరసింహం, వెంకటప్పయ్య, డాక్టరు సుబ్రహమణ్యంగారు, నిత్యానందంగారు, జానపాటి రామలింగయ్య గారు, ఇంకా చాలా మంది రోజూ కలిసి చేసుకునేవారు.

గుదె కోటయ్యగారుఅనే సాధకుడు ఉండేవారు ఆయన ఆబ్కారీ

కాంట్రాక్టరువద్ద పని చేసే వాడు. ఆ కాంట్రాక్టరుగారు జానపాడు రోడ్డులో కొన్ని ఎకరములు స్థలము కొని ఇండ్ల స్థలముల క్రింద అమ్మినారు. ఆ స్థలమంతా గుదె కోటయ్యగారి ఇన్ఫ్లుఎన్స్ తో సాధకులు చాలా మంది కొన్నారు. కోదండరామయ్య, జానపాటి లక్ష్మీనారాయణ, జానపాటి రామలింగయ్య, ముచ్చర్ల వెంకయ్య, కొత్తనరసింహంగారు మొదలగు వారు అందరూ స్థలాలు కొన్నారు. అందరూ కొనగా మధ్యలో కొంత స్థలం మిగిలింది. ఆశ్రమం కొరకు స్థల యజమాని గుదె కోటయ్యగారికి రావలసిన కమీషన్ క్రింద ఆశ్రమం కు ఇచ్చారు. గుదె కోటయ్యగారు ఆశ్రమ భాగమును యంబియస్ గారి పేర రిజిస్టరు చేయించినట్లుగా గుర్తు. అప్పటికే ఇంటి భాగము యంబియస్ గారి పేరున కొని ఉన్నారు.

అప్పటికే కొత్త రామకోటయ్య, ఉల్లి రామయ్య, లక్ష్మినారాయణగార్లు చుట్టు ప్రక్కల కట్టుకున్నారు. ఇంటి ఆవరణలో ఒక పాక ఉండేది. అక్కడే జపము చేసుకునేవారు.

చాలా రోజుల తరువాత ఈ ప్రక్కన ఉన్న మిద్దెను నిర్మించారు. దాని పేరు స్వతంత్ర భవనం. 24×12 ఒకటే హాలు. దానికి తూర్పు పడమరలు పాకలు. మధ్యహాలు మట్టి మిద్దె. వర్షం వస్తే కురవటం దానికోసం పైన కప్పు మీద చౌడు మట్టి పోయటం జరుగుతూ ఉండేది. మిద్దెకు నాలుగు వైపులా వాకిళ్ళు. ఉత్తర దక్షిణం తలుపులకే కిటికీలు ఉండేవి. అదే విధంగా 2007 లో జరిగిన రినవేషన్ టైమ్ లో కూడా తలుపులకు కిటికీలు పెట్టటం జరిగింది.

ఎంతో కష్టపడి స్వతంత్ర భవనం కట్టటం జరిగింది. రెగ్యులర్గా వచ్చెడి ఈ ఊరి సాధకులు 15 నుండి 20 మంది వరకు ఉండేవారు. ఎప్పుడూ పొరుగూర్లనుండి వచ్చిన సాధకులు కొన్ని రోజులు ఉండి మాస్టరుగారితో గడిపి వెళ్లేవారు చాలామంది ఉండేవారు. అందువల్ల ఎప్పుడూ యం.బి.యస్. గారి వద్ద కొందరు సాధకులు ఉండేవారు. గురు శిష్య సంబంధం అందరితో సమాన స్థాయిలో ఉండేది. ఎవరికి వారు యం.బి.యస్ గారి కనుసన్నలలో ఎంతో శ్రద్ధగా సాధన చేసుకునేవారు.



1959 లో యం.బి.యస్. గారికి రాచపుండు రావటం, 1960లో ఏప్రియల్ 17న వారు శరీరం చాలించటం జరిగింది. ఆ తరువాత యంబియస్ గారు తన తరువాత ఈ యోగా స్కూల్ నిర్వహణ బాధ్యతలు బహిరంగంగా ఎవ్వరికీ అప్ప చెప్పక పోవుట వలన సీనియర్ సాధకులు ఎవరు వస్తే వారు లీడ్ చేసే వారు. ఆ తరువాత కొన్ని పరిణామముల వలన మా ఒదినె గారు ఎవరినీ రావద్దనటం ఆ తరువాత జొన్నలగడ్డ కృష్ణమూర్తిగారిని వచ్చి లీడ్ చేయమనటం 1960 నుండి 1992 వరకు వారు లీడ్ చేయటం, జరిగింది.

1985-86 లలో ఈ శాంతిభవనం నిర్మాణం చేయటం జరిగింది. ఆ తరువాత లోకల్గా ఉండే సాధకులు రోజువారీగా వచ్చి సాధన చేసుకోవటం తగ్గిపోయింది. రోజూ ఇద్దరు లేక ముగ్గురు సాధకులు మాత్రమే వచ్చేవారు.

అప్పట్లో విజయవాడ లో శివతేజ అనే షిర్డీ శాయిబాబా భక్తుడు ఉండేవాడు. ఆయన మంచి ఉపాసనా పరుడు. కొంత మేర దివ్య దృష్టి ఉండేది. ఆయన దగ్గరకు నేను నాగరాజు కలిసి వెళ్ళి మా యోగా స్కేల్ పరిస్థితి ఏమిటీ అని అడిగాము. అందుకు వారు అన్నమాటలు "శాంతి భవనంలో రోజూ మహానుభావులు మునీశ్వరులు, పాత సాధకులు చాలా మంది వచ్చి అదృష్టంగా జపం చేసుకొని పోవుచున్నారు. అది విశ్వ కేంద్రము. ఎవరు వచ్చినా రాక పోయినా దాని స్థాయి దానికున్నది'' అని అన్నారు. యోగా స్కూల్ డెవలప్ అవ్వాలి అనే సంకల్పంతో మీరు ప్రార్థన చేయండి ఫలితం ఉంటుంది అని సలహా ఇచ్చారు.

అప్పుడే చెప్పారుట ఒంగోలు మాస్టరుగారు "మీరు పెట్టుకుంటే వచ్చేది కాదు, అది ఎర్త్ సెంటరు. దానికి ఫోర్స్ కనెక్షన్ ఇంపార్టెన్స్ ఉంది. ఆ ఇంపార్టెన్స్ మూలంగానే అక్కడ యోగా స్కూల్ పెట్టటం జరిగింది, ఇది మహా పట్టణం అవుతుంది అని ఒంగోలు మాస్టరుగారు యం.బి.యస్. గారికి చెప్పారుట.

వారు అన్నట్లుగా ఇప్పుడు చాల మంది సాధకులు వస్తున్నారు. ప్రార్థనలు బాగా జరుగుచున్నవి. చాల సంతోషం.

మిగతా . . . మా రాబోవు సంచికలో

# మహా పురుష - మాస్టర్ యం.యన్ గ్రంథ ఆవిష్కరణ విశేషాలు

మాస్టర్ సి.వి.వి. యోగ క్షేత్రము (యం.యన్. బ్రాంచి) శివనగర్, వరంగల్ వ్యవస్థాపకులు శ్రీ దామరాజు వెంకట హనుమంతరావుగారు రచించిన మాస్టర్ మైనంపాటి జ్వాలా నరసింహం పంతులుగారి "దివ్య యోగ- జీవన ధారను'' "మహాపురుష - మాస్టర్ యం.యన్.'' అను పేర ప్రచురించారు. ఈ ప్రచురణకు మాస్టరు యం.యన్. గారి మనుమలు-మనుమరాళ్ళు (యన్.ఆర్.ఐ) ద్రవ్యం సమకూర్చగా మాస్టర్ సి.వి.వి.యోగ క్షేత్రం, శివనగర్ వరంగల్లు వారు ప్రచురించారు. ఈ పుస్తకావిష్కరణోత్సవం ది.4-5-2014 ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనం మైన్ హాల్ లో మంగళవాయిద్యముల నడుమ ప్రారంభమైనది. మాస్టర్ యం.యన్ గారి మనవడు శ్రీకమలాకర్ బి.ఇ. గారు ఈ సభకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రధమంగా రచయిత డి.వి. హనుమంతరావుగారిని వేదిక మీదకు ఆహ్వానించారు. ఆ పిదప ప్రధాన అతిధి శ్రీమామిడన్న జగన్నాధరావు(సుప్రీమ్ కోర్టు విశ్రాంతి న్యాయమూర్తి) గారిని వేదిక పైకి ఆహ్వానించి సభకు పరిచయము చేస్తుండగా కమలాకర్ సోదరుడు శ్రీరాంమోహన్‌గారు ముఖ్య అతిధిని వేదిక పైకి తీసుకొని వచ్చారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించి వేదికపై ఉన్నతాసనం చూపించారు. తదుపరి శ్రీయుత యం.వి.యల్ ప్రసాద్ గారు ఐ.ఆర్.యస్.(సెంట్రల్ ఎక్సయిజ్ సెటిల్‌మెంట్ కమీషన్ అధ్యక్షులు) గార్ని ఆచార్య అనంత లక్ష్మి గార్ని ప్రొఫెసర్ మురళీధర్ గుప్తా గారిని వేదికపైకి ఆహ్వానించిన పెద్దలందరిని సభకు శ్రీకమలాకర్ గారు పరిచయము చేయగా పుష్పగుచ్ఛములతో సత్కరించారు రాంమోహన్ గారు.



వేదికనలంకరించిన పెద్దలు జ్యోతి ప్రజ్వలన గావించిన పిదప శ్రీమతియన్.సుబ్బలక్ష్మి బృందం జగద్గురో నమస్తుభ్యం-కుంభకోణ నివాసినే! అంటూ ప్రార్ధన గీతం శ్రావ్యంగా ఆలపించారు.

పుస్తక రచయిత శ్రీ డి.వి.హనుమంతరావుగార్ని గురించి శ్రీయం.కమలాకర్ గారు సభకు పరిచయం చేసి శ్రీహనుమంతరావుగార్ని ప్రసంగించవలసినదిగా కోరారు.

శ్రీ హనుమంతరావుగారు తన ప్రసంగంలో

1982లో జరిగిన మాస్టర్ యం.యన్‌గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీగూడూరు నమశ్శివయ్యగారు క్లుప్తంగా రచించి ప్రచురించిన "మాగురుదేవులు'' అను చిన్న పుస్తకంలో గురుదేవులు యం.యన్‌గారి జీవన వృత్తాంతం సంపూర్ణంగా లేనందున ఒంగోలు మాస్టరుగారిపై సంపూర్ణ పరిశోధన చేసి సమగ్ర జీవన వృత్తాంతం సాధకులకు అందించాలనే సంకల్పమే నేడు ఆవిష్కరించబడుచున్న మహాపురుష-మాస్టర్‌యం.యన్. పుస్తకమన్నారు. తన పరిశోధనకు రెండు దశాబ్దాలకాలం పట్టిందని, ఈ కాలంలోతాను ఒంగోలు ప్రాంతంలోను, హైదరాబాద్, గుంటూరు, బెజవాడ, తెనాలి, తిరుపతి ప్రాంతాలలో అనేక మందినుండి, పలువురు వ్రాసిన గ్రంధాలనుండి, ముఖ్యంగా తన చిన్న నాటి నుంచి తన గురు పత్ని శ్రీమతి (కీ.శే)హనుమాయమ్మగారు, తనతల్లి శ్రీమతిసత్యవతిగారు, మాస్టరు యన్.ఆర్.బి.వి.గారి దత్తపుత్రుడు కీ.శే.యన్.బి.వి.రామమూర్తిగారు, ముఖ్యంగా ఒంగోలులో మాస్టరుగారి పక్కింటి అద్దంకి భుజంగరావుగారు ఇచ్చిన అమూల్యసమాచారములు - ఒంగోలు మాస్టరుగారి నోట్సులు, మాస్టరుసి.వి.వి.గారి ముద్రిత ఇంగ్లీషు-తెలుగుడైరీలు,టి.యస్.రామానుజం గారి లేఖలు మొదలగు వాటిని పరిశీలించి విషయసేకరణ చేయగా మాస్టరు యం.యన్. గారి కుటుంబ విషయ సేకరణలోయం.యన్.గారిచిన్న కోడలు

కీ.శే.విమల గారు(శేషుమాధవరావుగారి ధర్మపత్ని) వారి కుమారులు, చి.రాంమోహన్ దంపతులు, కమలాకర్ గారు, దాసుగారి భార్య కీ.శే.బాలాంబగారు,ఎంతో సహకరించి అమూల్య విషయములు అందించారని, పుస్తక ముద్రణకు వలయు ద్రవ్యాన్ని గురుదేవులు యం.యన్ గారి ముని మనువలు, మనుమరాళ్ళు అందించారన్నారు.

విషయసేకరణలోను,పుస్తక ముద్రణలోను యోగ మిత్రులు చిరంజీవులు టి.యస్ శాస్త్రి, యం.రమేష్ కుమార్, జి.పద్మనాభ శాస్త్రి మొ॥వారు ఆద్యంతం వరకు సహకరిస్తూ వస్తున్నారని వారందరికి ఆశీర్వచనాలు పలుకుచూ శ్రీ డి.వి.హనుమంతరావుగారు తన ప్రసంగం ముగించారు.

శ్రీటి.యస్. శాస్త్రి తన ప్రసంగంలో శ్రీహనుమంతరావుగారి యోగ జీవన విషయాలు, వారి జనని కీ.శే.సత్యవతి గారితో తన పరిచయ విశేషాలు సోదాహరణంగా పేర్కొన్నారు. శ్రీదామరాజు వెంకట హనుమంతరావుగారు రచించిన "మహాపురుష-మాస్టర్ యం.యన్. మైనంపాటి జ్వాలా నరసింహం గారి దివ్య యోగ జీవన ధార'' అను గ్రంధమును ఆవిష్కరించవలసినదిగా నాటి సభకు విచ్చేసిన జస్టిస్ జగన్నాధరావు(సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు) గారిని కోరారు. అంతట శ్రీజస్టిస్ జగన్నాధరావుగారు "మహాపురుష-మాస్టర్ యం.యన్."గ్రంధాన్ని ఆవిష్కరించి సభకు చూపించి వేదికపైనున్న పెద్దలకు ప్రతులను అందజేసారు. ఆ పిదప జస్టిస్ గారు ప్రసంగిస్తూ తనకు ఇంతకు ముందు యం.యన్. గారి గురించి విన్నాను. ఇప్పుడు శ్రీహనుమంతరావుగారు వ్రాసిన ఈ పుస్తకం ప్రీకాపి ఒకటి గత వారం కమలాకర్ తెచ్చి నాకిచ్చి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించమని కోరాడు. ప్రీ కాపీ చూచిన పిదప శ్రీయం.యన్.గారి ఘనత, వారిలోని దైవత్వం దర్శించాను. యం.యన్.గారి జీవన విషయాలు,వారి మహిమలు, చికిత్సా



విధానాలు, పలు విషయములపై వారి సలహాలు,వారి గురుదేవులు మాస్టర్సి.వి.వి.గారితో యం.యన్.గారి సంబంధాలు చాల చక్కగా శ్రీహనుమంతరావుగారు రచించిరని, చదవడం మొదలిడిన పిదప పుస్తకం పూర్తిగా చదవాలని పించిందన్నారు.

శ్రీయం.వి.యస్.ప్రసాద్ ఐ.ఆర్.యస్. గారు మాట్లాడుతూ శ్రీహనుమంతరావుగారి దగ్గరకు వరంగల్లు నాల్గు సం॥ల క్రితం వెళ్ళానని అప్పటినుంచి వారు బాగా తెలుసునని వారితో యోగ విషయాలు అప్పుడప్పుడు చర్చిస్తు ండేవాడి నన్నారు. వారం రోజుల క్రితం మిత్రులు హనుమంతరావుగారు మహాపురుష మాస్టర్ యం.యన్. పుస్తకం ప్రీకాపి ఒకటి రమేష్ కుమార్, శాస్త్రిగార్ల ద్వారా పంపుతూ పుస్తకం చదివి రచన పైన ఈ రోజు ఈ సభలో మాట్లాడవలసినదిగా కోరారు. మరు రోజు ఈ పుస్తకం చదువ నారంభించి పూర్తయ్యేవరకు వదలకుండా చదివాను. మాగురుదేవులు మాస్టర్ ఇ.కే. గారు ప్రార్ధనలో మాస్టర్ యం.యన్.నమస్కారమ్ అని చెప్తుండేవారు. అప్పుడు నేననుకున్నాను మిగతా మంత్రాల మాదిరి మాస్టర్ యం.యన్. కూడా ఒక మంత్రం లాంటిదనుకున్నాను. హనుమంతరావు గారి రచన మహాపురుష- మాస్టర్ యం.యన్. చదివిన తరువాత నే గ్రహించింది మాస్టర్ యం.యన్. ఒక మహత్తర శక్తి అని. వారి వెనుక ఇంత మహత్తు ఉన్నదని గ్రహించాను. పుస్తకం చదవటం మొదలిడిన పిదప ఏకాయికిన చదివాను. రచన చాలా బాగున్నది.అందులోని విషయాలు చాల అద్భుతం. ఇప్పుడు శ్రీజగన్నాధరావుగారు రచించిన మహాపురుష-మాస్టర్ యం.యన్. అట్ట మీది బొమ్మ కూడా చాల భావగర్భితముగ, ఆకర్షణీయంగా వుందని వివరించారు.

photo



రచయిత హనుమంతరావు దంపతులను సాధకులు గజమాలతో సత్కరించారు.

ఆ తర్వాత జస్టిస్ జగనాంనధరావుగార్ని శ్రీయుతులు ప్రసాద్, టి.యస్.శాస్త్రి, మద్ది రమేష్‌కుమార్, పద్మనాభశాస్త్రి, డి.టి.పి, చేసి ఇచ్చిన శ్రీగంజాంరమేష్, చిత్రకారులు శ్రీనివాస్ లను శాలువాలతో సత్కరించారు.

మహాపురుషమాస్టర్ యం,యన్.పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని మూడు నిముషముల పాటు V6 T.V.వారు ప్రత్యక్షప్రసారం చేయగా భక్తి T.V.వారు, V6 T.V.వారు, సాక్షి T.V. వారు ఆంధ్రజ్యోతి ఎ.బి.యన్. వారు తమ వార్తలలో ప్రసారం చేశారు. తెలుగు పత్రికలు సాక్షి, ఆంధ్రజ్యోతి, ఈనాడు,నమస్తే తెలంగాణ పత్రికలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమ విశేషాలను ప్రకటించాయి.

శ్రీమైనంపాటి రాంమోహన్ వందన సమర్పణతో 3 గం॥కార్యక్రమం ముగిసింది.

సభకు స్థానికులేగాక వివిధజిల్లాలనుండి యోగసాధకులు, జిజ్ఞాసకులు, శ్రీ హనుమంతరావుగారి అభిమానులు, బంధువులు,మొత్తంగా 350 మంది పైగా పాల్గొన్నారు.

పుస్తకం ధర రు150లు అయినా ఆ నాడు సభలో పాల్గొన్న వారికి రు100లకు విక్రయించారు.

# M.T.A. Letters
# Volum III
## Letter NO 17

గత సంచిక తరువాయి . . . .

**12** to 12-45 AM. కుంభకోణము **19-6-1910**

1/131/1: **భావగర్భిత నూతన నిర్మాణ సూత్రములు:** ప్రాక్టీస్ (ప్రాసెస్) చేయదగ్గ శాస్త్రీయ సూత్రములు. ఈ నిర్మాణ సూత్రములను ప్రాక్టీస్ చేయు విషయము, అట్లు చేయుట సరి అయిన పని అవునోకాదో ఎవరికి వారు నిర్ణయించుకొని ఆచార్యుల వారి మీద మొత్తము భారమును వేసి ఆ విషయమును వారికి చెప్పవలెను. వారు ఈ నిర్మాణ సూత్రముల ఆంతరంగిక గుప్త చలనములను, లాభములను అనుభవమునకు వచ్చునట్లు చేయగలరు. సాధకులు పురోభివృద్ధిని, ధైర్యమును నిర్మాణ సూత్రముల క్రియా విధానమువలన పొందెదరు. నిర్మాణ సూత్రములను ప్రాక్టీస్ చేయుట అంతర్జ్ఞానము వలన యోగక్షేమం, హితవుల విషయములు, జ్ఞానాభివృద్ధి జరుగును. ఈ నిర్మాణ సూత్రములు వీటికి- ఇవి, వీటికి- ఇవి అనే విధముగా (ధరపట్టీలాగా) ఉపయోగ పెట్టుకొను శక్తిసామర్థ్యములను సాధకులకు ఇవ్వగలవు. ఈ విషయములు అవలీలగా సాధనద్వారా అంతుపట్టును.

**1/132/2:** ఇది విలువగలది. ఆచార్యుల వారిని పూలతో అలంకరించి అనుకూల పరచుకొనుట, ఆ విలువగల ఫలములను పొందుట కొరకే అనవచ్చును కానీ వారికి విలువగల నాణెములను ఇచ్చుటకాదు. మానవదేహము నిర్మాణ సూత్రములు, బ్రీదింగ్స్ వాటి భవిష్యత్ ఫలితములను పొందుట కూరగాయలను మార్కెట్‌కెళ్లి కొనుక్కొనుట లాంటిది కాదు. ఇది జ్ఞాన విషయపు విలువ. దీనిని ఆవిధముగా అన్వయించుట సరికాదు. ఆవిధముగా అన్వయించరాదు. జ్ఞానమును కొనలేము. ఈ ప్రిన్సిపుల్స్ విలువగల ప్రిన్సిపుల్స్. ఇవి అసలు కారణమును, ఆ కారణ ఫలితమును ఇవ్వగలవు. ఒక విషయమును అభివృద్ధి చేయవలయుననే



తలంపుతో బుద్ధిపూర్వకముగా, స్థిరముగా, వినయవిధేయతలతో, సహనగుణముతో విషయములను ఉత్సాహపరచునట్లు చేసిన ఆ నిర్మాణ సూత్రములు నిత్యమైన, శాశ్వతమైన 'వన్' ను ఇచ్చును. ఈ one అనేది లోపలనే వ్యాప్తిచెందుతూ ఈ నిర్మాణ సూత్రములు అసలు పనిచేయటమనేది బయటకు తెలియకుండా, న్యాయబద్ధముగా, సిద్ధించిన విధముగా, సరియైన పద్ధతిలో, వ్యాప్తిచెందకుండా ప్రతి వానిలో పని చేయుటకు అనుమతించును.

**1/133/3:** నీవు అనుసరించబోయే క్రియ, చర్య, కర్తవ్యం అనేది ఒక కార్యము. అది బ్రాహ్మణుల కోసమే. అది మనస్సుతో మాత్రమే జరుగును. అది మానసికము.

**2/133/4:** ఈ నూతన నిర్మాణ క్రియా సూత్రములు శాంతగుణముతో మీ మాస్టరుగారికి అంతర్ జ్ఞానమును ఇచ్చునటువంటివి. ఇవి మీకు కూడా n+ÔáV²qeTqT, #ãqT. MTsÆeTq**:**పూర్వకముగా మీ బరువు బాధ్యతలను, భావములను సరిదిద్దవలసినదిగా ఈ నూతన నిర్మాణ సూత్రముల కర్త అయిన మాస్టరుకు అప్పజెప్పిన పొందగలరు. అప్పుడు మాత్రమే మీరు క్రమేపీ హైయ్యర్‌స్టేజీని చేరగలరు. అట్లుకాని పక్షమున మీ అంతట మీరు తప్పుదోవకు లాగబడి ముందుకు పోలేరు. అప్పుడు విషన్స్ కనబడవు. ఎలాంటి ఫలితము ఇవ్వబడదు. ఈ విషయము మీ దృష్టికి తీసుకురావటము జరిగి ఈ ఫలితములు మిమ్ములను లేక మీలో కొందరిని ఈ విషయములను పరిత్యాగము చేయునట్లు చేయును. కాబట్టి అలాంటి విషయములను వదిలివేయుడు, గాలిలోకి విసరివేయుడు. కానిపక్షమున కుడి చెవితో వినిన దానంతట అది మిమ్ములను గైడ్ చేసి కంటికి దృశ్యములను చూపించి వాటి నిజ దర్శనమును ఎడమ చెవికి అందించగలవు.

(కుడి చెవి, ఎడమ చెవి అనుట గురించి: కుడి భాగము అనగా హృదయాంతర్గతము. అనగా నిగూఢముగా దీని గురించి ఆలోచించిన మీ అంతరము మీకు వాటి నిజస్వరూపమును దృశ్యముగా చూపించును. ఎడమ భాగము అనగ స్థూల, సూక్ష్మ, మానస లెవెల్. ఈ లెవెల్‌కు స్థూల ప్రజ్ఞతో

గమనించగలిగినట్లుగా వినబడును. (ఇది ఎడమ చెవితో వినుట). అనగా ఇది లోయర్ లెవెల్ ఇన్నర్ వాయిస్)

ఈ నూతన నిర్మాణ సూత్రముల క్రియా విధానము జాగ్రత్తగా ఉంచుతూ విధేయతతో జాగ్రత్త చేస్తూ ఇప్పుడూ ఎపుడూ సత్యమైన ఫలితములనిస్తూ ఉంటవి. ఈ మాటలు ఆచార్యులు, గురువుల నుండి వచ్చినవి. ఈ సూత్రములు బ్రహ్మన్స్ మాత్రమే అనుసరించదగ్గవి. అలాంటివారినే బ్రహ్మమ్ అంటారు.

**1/135/5:** ఈ నిర్మాణ సూత్రములు ప్రభావంతమైన స్థితిగల ముఖ్య శీర్షికలు, ఆ స్థితికి పోవలసినవారు, అదియు ఉన్నత వర్ణం (కలర్) అయి ఉన్నందున, ఈ సూత్రములను గ్రంథస్థపరచుటవలన ఇవి సామాన్య స్థితిలో ఉన్నవి. అంతర్ జ్ఞానముద్వారా నా అంతట నేను బాధ్యతతో లాభాపేక్ష లేకుండా మీ ఉపయోగార్థము మీ యోగక్షేమం కొరకు ఇచ్చుటకు నిశ్చయించుకున్నాను. వీటిని మీరు అనుసరించుట కొరకు ఇవ్వడమైనది. మరియొకసారి చెప్పుచున్నాను, అనుసరించండి.

**2/135/6:** ఈ ప్రపంచములో ఉద్దేశ్యపూర్వకముగా అత్యంత అభిలాషతో ప్రతిబంధకములను, అనుమానములను కలుగజేయుదురు. ఈ పరిస్థితులలో మీరు అర్థము చేసుకొను నిమిత్తం ఒక విషయమును ఇచ్చుచున్నాను. ఈ క్రియలను క్రమపద్ధతిలో అనుసరించండి. అవి మీకు ఫలితములను ఇవ్వగలవు. మీ అంతట మీరు ఆ సమయములో వచ్చు ఎలాంటి అభ్యంతరకర విషయమును తప్పుగా అర్థము చేసుకొనకండి. అలా చేస్తే ఎప్పుడూ చెడు వినుట, చెడు జరుగుట అగును. అందుకని ప్రశాంత నిశ్శబ్దమును ప్రదర్శించుము. అనగా ఎలాంటి ప్రతిస్పందనకానీ, జవాబు కానీ ఇవ్వకూడదు. అప్పుడు ఆయన ఉన్నట్లుగా ఆయన విధానములో రక్షణ కల్పించబడుతుంది. ఈవిధమైన ఆచరణను అణకువతో ఆచార్యుల నిర్మాణ సూత్రములను 10 రోజులపాటు ఆచరించవలసినది.

ప్యూపిల్ SS M

for master

Special:



**ముఖ్యమైన విషయము: మన్నించబడిన సమాధానము:**

**1/136/1:** పై విషయములను, కారణములను పరిగణనలోనికి తీసుకొని మీ స్థానములను పరిశుభ్రముగా, సక్రమముగా ఉంచుకొని ఉ. 8-30 లేక ఉ. 5-45కు ఎక్కువ మంది సొసైటీ సభ్యులు కూర్చొనవలసినది. స్నానమాచరించి మాస్టరుగారు విడిగా గదిలో, అక్కడ వారితో మరి ముగ్గురు, మిగిలినవారు తోటలో ఉండేటట్లుగా అమర్చుకొనవలసినది.

ప్యూపిల్ SS M

for master

M.T.A. Letters
Volum III
Letter NO 18

సా. 10-35 కుంభకోణము 20-6-1910

(Letter NO. 15 నిర్వాణిక్ ప్లేన్ వరకు చెప్పబడినది)

**1/137/1:** పరనిర్వానిక్ ప్లేన్: మహా పరనిర్వాణిక్ లెవెల్‌కు ఆనుకొని ఉన్న ప్లేన్స్‌లో దాని ప్రక్కనే ఉన్న అత్యున్నత ప్లేన్‌ను పరనిర్వాణిక్ అంటారు. ఇది చాలా శక్తిమంతమైనది. ఇది దాని క్రింద ఉన్న ప్లేన్స్‌లోని 'లిమిట్స్'గానున్న అనేక జీవరాశులను తన క్రియావిధానము ద్వారా మార్పులను కలిగించుచూ భగవత్ పరిశీలనార్థము కారణముగనున్నది. ఒక విషయమును సంబద్ధత, సంలగ్నత (involve) చేసి తగులుకొని దానితో కల్పించుకొని (ప్రమేయము ఏర్పరచుకొని) రూపొందించుటకు, తద్భవం (involve) చేయుటకు , వికసింపచేయుటకు అవసర సామర్థ్యము అందించి, వికసింపచేసి (ఇన్వాల్వ్ చేసి) మరల సంబద్ధత (involve) కల్పించుకొని కలుపుకొనుట (involution) చేయును. కాబట్టి ఇది ప్రతి జీవి విషయములోనూ 'వెంట ఉన్నటువంటిది' అయినది. అందువలన దీనిని (very real one) అని అన్నారు. ఈ 'వెరీ రియల్ వన్'ను (persons) పర్సన్స్ (జీవుల దైవీయ లిమిట్స్) human beings రక్తమాంస స్థాయివారు చేరవలయుననిన

అన్నివిధములుగా ప్రాపంచిక సుఖములను నిశ్చయముగ వదిలిపెట్టవలయును. అట్టివారు మాత్రమే దీనితో అనుసంధానము పొందెదరు.

ఇతరులకు సూచనలు ఇచ్చుటకు, దానిని చేరవలయుననే కోరికగల వారికి వారి అంతర్జ్ఞాన అనుసంధాన పద్ధతుల గురించి చెప్పుటకు, తనంత తానుగా అలాంటి వారి కొరకు పరోపకారార్థము పాకులాడుట కొరకు, వాళ్ల ఇంద్రియ గ్రాహ్యస్థితిని, వారి అలవాట్లను గమనించి వాళ్ల మానసిక స్థితిగతులను తెలుసుకొని, వారి విషయమై వారి దైవీయస్థితిని ప్రశ్నించి సలహాలను పొందుటకు వారి కష్టసుఖముల విషయములో అవసరమైన పరిష్కారముల కొరకు పరనిర్వాణ లెవెల్‌కు వెళ్లి సమాధానములను పొందుటకు, ఇతరుల ఉపయోగార్థము బయటగల సమాధానముల అంతరార్థమును, వాటి సత్యస్థితిని గ్రహించి వారికి తోడ్పడుటకు, అట్టి నాయకత్వ ప్రయత్నములలో గెలిచి అన్ని విషయములను అర్థము చేసుకొనుటకు కృషి చేయవచ్చును. అది మినహా తన నాయకత్వములోనున్న వారు ఏమి చేయుచున్నారు, అక్కరలేని కలవరపరచే అనేక విషయములు వారు గమనించలేరు.

**1/139/3:** ఏది ఏమైనప్పటికీ వారంతటవారు ఇచ్చు వారి సొంత సమస్యల పరిష్కారానికి ఫలితములను పొందుటకు ఈ ప్లేన్‌ను టచ్ చేయవలసి ఉన్నది.

**2/138/3:** ఏది ఏమైనప్పటికీ ఒక విషయము గురించి సొంత ఆలోచనలకు సమానమైన వాటిని నిర్ణయించుటకు, ప్రత్యేక ఆదర్శప్రాయ సలహాలను గ్రహించుటకు ఈ పరనిర్వాణ లెవెల్‌కు అనుసంధానమగుట సరిపోదు. ఎందుకంటే ఈ ప్లేన్ దైవము కొరకు, దైవీయ అభిప్రాయముల కొరకు పనిచేయును. అన్ని సమస్యల పరిష్కారముల గురించి సంభాషించుటకు, జీవుల దర్శనమునకు ఈ ప్లేన్ యొక్క శక్తి ఏవిధమైన అంతరాయమును కలుగజేయదు. ఈ సామర్థ్యము గురువులకు, ఆచార్యులకు, మహాత్ములకు ఒక విషయమును రూపొందించుటకు వారి ప్రమేయమును కలిగించుటకు తగినదిగ ఉండి, రాబోవు కాలములో వాటిని క్రియా విధానమునకు తెచ్చుటకు పరనిర్వాణ లెవెల్ తగుల్కొని పరిణమింపచేయుట జరుగును. ఆ నిర్మాణ సూత్రముల ఘనత గురించి దైవీయ



జాగ్రత్తతో సంప్రదించి, అలాంటి సూత్రములను అనుసరించుటకు ముందు జాగ్రత్తగా ఇతరుల ప్రమేయమును వదిలివేయమని మందలించుచున్నాను. కాబట్టి ఆవిధంగా జరుగకుండుటకు ఈ విభాగము మీ కోసం వదిలివేయబడెను. భిన్నాభిప్రాయములను సూచించు అది మీకు ఇంకొక అర్థమును ఇస్తుంది. మీతో, మహాత్ములతో పోల్చుకుంటే ఈ విభాగముతో ఏమాత్రము పనిలేకుండా, ఎలాంటి హెచ్చరికలు అవసరము లేకుండా, ఎలాంటి బుజువులతో పనిలేకుండా నన్ను సంప్రదించండి. నేను (నేనే) శ్రేష్టుడను. నీవే శ్రేష్టుడివి.

(ఈ యోగమును నడుపు మాస్టరుకంటే పరనిర్వాణ స్థాయి చాలా చిన్నది. (world one) కంటే తక్కువ స్థాయిగలది పరనిర్వాణ లెవెల్. ఈ యోగము అత్యున్నత Tipid one స్థాయిని ప్రతివారికి అందించును. పరనిర్వాణ స్థాయిని very real one అనిరి. Tipid oneను remote one అనిరి. అనగా దూరముగా ఉన్నదనియు, ఈ యోగము సరాసరి దానితో అనుసంధానము కల్పించుననియు చెప్పుచున్నది. అందువలననే ఈ దైవీయ పరనిర్వాణ అనుసంధానమును వదిలివేయమని యంటివిగారు మందలించుచున్నారు. పరనిర్వాణ దైవీయమైనది మాత్రమే (Tipid one) దివ్యమైనది).

**1/140/4:** నిర్వాణిక్ ఫోర్సెస్ గురించి ఆపివేయవలసినది. ఈ విభాగవిషయములు అనిత్యమై, ముందుగా గణించడానికి శక్యముకాని గుణ స్వభావములుగా నున్నది. అది మంచో చెడోగాని నిత్యమైన భావములుగల ఎవ్వర్ లాస్టింగ్ వన్ అనేది అద్భుతముగనున్నది. ఆచార్య (గురు)లవారు, మీకు ఉపన్యాసమును, ఉపదేశమును (initiation) ఇచ్చినవారు, నెమలి సింహాసనమున కూర్చోబెట్టబడినవారు, దివ్యసూత్రములను తెలియచెప్పువారు, బాధ్యతగా నిర్వహించువారు, నిర్మాణ సూత్రముల తీరును సాధకులకు అందించువారు, ఉపదేశము (initiation) ద్వారా వారి ముద్రలను అనుభవములను అనుకంపనముగా వారి ఆశ్రమమున కూర్చొని అందించువారు, (అందువలననే అది ఉపదేశము అయినది). ఉపదేశ క్రియ విధానమువలననే వారు స్థూల గురువుగా అంగీకరించబడినారు. వారు నిస్సారవంతులను నిస్వార్థముగా,

ప్రతిఫలాపేక్షలేకుండా బాధ్యతతో ఉన్నతులను చేయుటయే వారి లక్ష్యము. వారు అందించు నూతన నిర్మాణ సూత్రములు ఆహ్వానించదగ్గ సూత్రములు. ఇవి కష్టములను తొలగించి సంతోషకర భావములను ఇచ్చి ఈ ప్రపంచమున ఎక్కువకాలము మనగలవు.

**1/141/5:** నిర్వాణిక్ కంటే అత్యున్న దశలోనున్న వాటిని నీవు అనుసరించుటకు కారణము నీవు ఆ వంశపరంపరకు చెందిన వాడవు అగుట. నీవు సాధన చేయు నిర్మాణ సూత్రములు నీ విషయములు అయి నిన్ను ఆ స్థానములో ఉంచుట జరిగినది. మీరు ఆ స్థానమునకు చేరుటకు అనుమతి నొసంగిన తరువాత మీరు ఆ ప్లేన్‌కు వెళ్లి మీ ఇండివిడ్యువల్ హెయ్యర్ (supreme spirit)తో సంప్రదింపులు జరుపవచ్చును. అప్పుడు మీ అభివృద్ధిని, మీ మానసిన సంస్కారమును, మీ జ్ఞానమును పరిశీలించవచ్చును. మీరు ఎంతవరకు ఈ ఫలితములు ఉత్పాదించిరో లేక తద్భవస్థితికి తెచ్చిరో, మీకు ఆ సత్యస్థితులు మీ హయ్యర్ లిమిట్‌లో అవి ఏమాత్రము అమరినవో అనే విషయములు మీరు తెలుసుకొనుట మూసివేయబడినది.

**1/142/6:** ఈనిర్మాణ సూత్రముల వర్కింగ్ విధానము మీకు మీ సాధన కొరకు ఇవ్వబడినవి.

కాబట్టి మీరు ఎదురు చూడవచ్చు.

ఫ్యూపిల్ SS

M
for master

మిగతా . . . . . మా రాబోవు సంచికలో



# కర్మావలోకనం

శ్రీమతి యం.శ్యామల
విశాఖపట్నం - 95059 33444

గత సంచిక తరువాయి . . . .

'ఏది కోరితే మరి కోరదగింది లేదో అదే భగవంతుడు' అన్నారు బ్రహ్మణ్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. భగవంతుని నుండి మనను వేరే చేసేవి కోరికలే. ఇది ఇలాగే జరగాలి అనో ఇలాగే ఉండాలి అనో లేదా ఇలా జరుగకూడదు అని కోరికలు వుంటాయి. ఇవే **boundaries** కూడాను. ఇలా మనిషి కోరికలతో పనులు సంకల్పించినపుడు ఒకడి **interest** మరొకడి **interest** తో **clash** అవుతాయి. అటువంటి clash ను తట్టుకొనే సంయమనానికి కాలక్రమంగా కట్టుబాట్లు వచ్చాయి. అవే న్యాయబద్ధంగా నడవమని ప్రోత్సహించే స్మృతులు. న్యాయఘట్టాలు, చట్టాలుగా వచ్చాయి. అంటే మనము విచక్షణ లేకుండా వర్తిస్తే ప్రాపంచికంగా దండనీయులమే అని అవి చెప్తాయి.

ఆలోచన, వాక్కు, క్రియ (పని) ఇవి ప్రాథమికంగా కర్మకు సాధనాలు. ఇందులో ఆలోచన స్థాయిలోనే మంచిని పెంపొందించుకోగల బుద్ధి పని చేయాలి. ఆలోచన ఒకటి చేస్తూ దానికి భిన్నంగా మాట్లాడుతూ చేసేది మరొకటి చేస్తూ మనని మనమే కర్మవలయంలోనికి నెట్టుకుని నెట్టుకొని వెళుతున్నాం. వాటిని ఏక మార్గంలో నడపాలన్న ఆలోచనను నిలబెట్టి దాన్ని సంకల్పంగా మలచుకొని, పరమదీక్షగా అనుసరించితే ఏమయినా మార్గం దొరుకుతుంది కానీ లేకుంటే మనను ఏ గురువు రక్షించలేరు. అలా నడవాలన్న ఆకాంక్ష మనకు వున్నపుడు సహాయపడతారంతే. "నువ్వు ఒక్క సద్గుణాన్ని త్రికరణశుద్ధిగా అనుసరిస్తే అది ఎన్నో కర్మ సంకటాల నుంచి నిన్ను బయటపడవేస్తుంది" అంటారు మాడమ్ బ్లవెట్‌స్కీ. మామూలుగా కర్మ యోగము, జ్ఞాన యోగము అని విడగొట్టి చదువుకున్నా కర్మ మార్గము ద్వారా జ్ఞానాన్ని పొందుతూ,

జ్ఞానాన్ని ఊతంగా తీసుకొని మెరుగైన కర్మ చేస్తూ రామాయణంలో చెప్పినట్లు రెండు రెక్కలను ఒకే పనిముట్టుగా వాడుకొన్న పక్షి ఆకాశమున గమనము సాగినట్లుగా జ్ఞాన కర్మలచే పురుషుడు పరమగతిని పొందుతాడు.

అలాగే మనం ఒక పని చేసినపుడు అది మంచిదా, చెడ్డదా అన్న దానిని కాక అలా చేయటంలో నీ ఉద్దేశ్యం, ఆలోచనయే ముఖ్యమైనదిగా గమనింపబడతాయని పెద్దలు చెప్పారు. ఇది నిఘూడమైన సూత్రం. దీనిని బట్టి కర్మ దశలకు మనకు **bonding** వుంటుందట. ఇక్కడొక ఉదాహరణను పరిశీలించుకుందాం. మన ఇంట్లో సిరిసంపదలు కలగాలని గణపతి హోమమో, లక్ష్మీ యాగమో చేస్తే ధ్యానం చేస్తుంది దేవతనైనా ధ్యేయం వేరుగా ఉంది. అదే మనం ధ్యానంలో కూర్చుని సత్య జ్ఞానానందములు సృష్టి అంతటా వెల్లివిరియాలని, భగవానుని కరుణ అంతటా వర్ధిల్లాలన్న సంకల్పంతో వున్నామనుకోండి, ఈ రెండు ధ్యానకర్మలలో ఏది మనను (మనస్సును) బంధిస్తుందో, ఏది liberate చేస్తుందో తెలుస్తుంది.

మనకు బయట ప్రపంచం చూడటానికి ఇవ్వబడిన రంగుల కళ్లద్దం లాంటిది మనస్సు. దీనిని ఒక **instrument**గా వాడుకొని బాగుపడండి అని సృష్టికర్త ఇచ్చిన దానికి మనం తెలిసో తెలియకో బానిసగా అయి బ్రతకటానికి అలవాటు పడ్డాం. ప్రకృతికి గాని పంచభూతములకు గాని లేని వివక్ష, వేరు భావం వాటినుంచి వచ్చిన మనకు వుండటమే సృష్టి మాయ. సృష్టిలోనికి దిగివచ్చిన జీవులు ప్రకృతి పట్ల (వస్తు సంపద) వుంచిన శ్రద్ధాసక్తి ఆధ్యాత్మికంపై ఉంచడు. ప్రకృతి ఎపుడూ ప్రదర్శించే ఖండత్వంలోని 'అఖండత్వము'ను పట్టుకోవటానికి సాధనంగా కర్మను వాడుకోవడమే సాధకులుగా మన కర్తవ్యం. అందుకు ప్రకృతి, పురుషుల యదార్థ తత్త్వాన్ని మనసుకు అందించేదిగా బుద్ధికి వెసులుబాటు కల్పించాలి.

తనను, తనచే గమనింపబడుతున్న పరిసరాలను, జరిగిన, జరుగుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వీడి ప్రవర్తనను మలచాలని చూస్తుంది



మనసు. **past history recordings** దీనికి ఉపయోగపడతాయి. మనసులోంచి ఈ కారణాలను తొలగించుకోగలగటం అతి ముఖ్యమయినదిగా చెప్పుకోవచ్చు. కర్మను బంధంగా మలచేవి ఈ కారణాల సంపుటీకరణమే. పాత జ్ఞాపకాల **imprints** ఎంత బలీయంగా ఉంటే మనసు పొర అంత గట్టిపడుతుంది. ఈ పెంకుపొర గట్టిపడినకొద్దీ మనం ఎలా వుండాలో అలా కాకుండా అంటే మనం మనంగా కాకుండా అంతకుముందు మనలో స్థిరపడ్డ అభిప్రాయాలకు 'బానిస'గా నడుస్తాం తప్ప అర్థవంతంగా నడవటం తెలీదు. (మనకు ఏ కారణం చేతనైనా ఒకడి మీద కోపం ఏర్పడితే (అది సహేతుకమయినా సరే) వాడికి ఏమయినా ఆపద సంభవిస్తే ఆదుకోగలిగి ఉండీ ఆదుకోవటానికి మొరాయించే మనసుతో వ్యవహరిస్తాం తప్ప అవతలవాడిని మనతో సమాదరించాలి అనిపించకపోవటం ఇందుకు ఉదాహరణ) చెయ్యకూడని క్రియలను చేయటానికి దుర్యోధనుని ఉదాహరణగా తీసుకొంటే చెయ్యవలసిన పని చేయకపోవటమనే 'కర్మలోపం' తో బాధపడ్డవారు ధృతరాష్ట్రులవారు.

అలా చెయ్యవలసింది చేయకపోవటమనే 'అకర్మ' ఎన్నో కర్మలకు కారణమైంది. **(multiplication of karma)** ఇక మన మనస్తత్వాన్ని బట్టి గుర్తు **(record)** వుంటుందో, గుర్తుంచుకోవటాన్నిబట్టి మనస్తత్వం తయారవుతుందో చూద్దాం. కొందరికి ఎదుటివాళ్లు చేసిన మంచే గుర్తుండి ఆనందపడుతుంటే మరొకడు ఎదుటివాళ్లు చేసిన చెడును మాత్రమే గుర్తుంచుకొని కుళ్లిపోతారు. అ లాగే మనకు ఎదురయ్యే చెడుకు ప్రక్కవారిని బాధ్యులను చేయటం ఇవి చిన్న విషయాలే. వీటినే దిద్దుకోలేని వాళ్లము బ్రహ్మత్వాన్ని ఎలా పొందుతామన్నదే ప్రశ్న. అంటే మన 'మనస్తత్వము' అనే దాన్ని రద్దు చేసి అప్పటికి అవసరమైన క్షేమకర విధానాన్ని అనుసరించే దిట్టతనం రావాలి.

అలాగే అపుడపుడు మనం 'అదృష్టం' గురించి మాట్లాడుకుంటూ ఉంటాం. అంటే దృష్టము కానిది. వాడికి అంతకుముందు బయటకు రాక

నిక్షిప్తమై (deposit) వున్న పుణ్యపురాశి ఒక్కసారిగా manifest అవటమే అదృష్టంగా అనబడుతుంది అనుకోవచ్చు. అలాగే దీనికి పూర్తి వ్యతిరేకంగా నడచిన శిశుపాలుల వారి కథ మనకు తెలిసిందే. అతని వంద తప్పుల వరకు pending పెట్టి ఒక్కసారి account clear చేయటం లాంటి తమాషాలు కొందరి విషయంలో జరుగుతాయి. అయితే అందరికీ అన్నివేళలా అదే rule apply కాదు. ఎందుకంటే సృష్టి చక్రాన్ని తిప్పేవాడు వాడి ఒడుపు కోసం చూస్తాడు. ఆ 'భ్రమ'ణకారకుడు సర్వోన్నత్తిని దృష్టిలో ఉంచి ఒక్కొక్కసారి ఒప్పును తప్పు చేస్తాడు. అలాగే మనకు చెడుగా తప్పుగా తోచే దానిని మంచికి వాడుకొంటాడు. చెడును కూడా మంచికి వాడుకోవటమనేది ఆ చైతన్య పురుషుని అద్భుత విన్యాసం.

ఇక్కడ ఒక ఉదాహరణను చెప్పుకొందాం. బ్రిటిష్‌వాళ్లు భారతదేశాన్ని బాధించటం తప్పుగా అనుకుంటే అప్పటి వరకు చిన్నచిన్న దేశాలుగా వుండి పరస్పరం కలహించుకొనేదాని స్థానంలో ఆ కారణంగా ఐక్య ప్రజాస్వామ్యం విరాజిల్లుతుంది. గమనించుకొంటే మనకు తప్పుగా తోచే కార్యాలను (నిర్ణయాలను) కాలం సమర్థించటము. మనం మంచి అని నిర్ణయించినవి పేలవమై ఉనికిని కోల్పోవడము జరుగుతుంటుంది అపుడపుడు. సహజంగా దేశాలకు, జాతులకు వచ్చే సామూహిక ఆపదలు, వ్యాధులు వంటివి వారి సామూహిక కర్మ ఫలితాలే అనేది పెద్దలు చెప్పేమాట.

అలాగే వ్యక్తిగతం లోనికి వచ్చినపుడు మన DNA వంశానుగతంగా వచ్చే శారీరక, మానసిక ఆరోగ్యాలు, అనారోగ్యాలతో కూడి జటిలమైన కర్మానుక్రమణను సూచిస్తుంది. మనం ఏ రకమైన తల్లిదండ్రులకు, ఏవిధమైన ప్రత్యేక వాతావరణంలో వుండాలో నిర్ణయించేది ప్రారబ్దకర్మ. మనం నేర్చుకోవలసిన lessonను బట్టి ప్రత్యేక సంఘటనలు create అయి సమస్యలో ఇరుక్కుంటాము. మన త్రి స్థాయినిబట్టి సమస్య తీవ్రత వుంటుంది. మనం నేర్చుకోవలసిన పాఠం నేర్చినపుడు సమస్య కూడా మాయమవ్వవచ్చు. ఒక్కొక్కడు మాత్రం తన పాత బరువును దించుకోదలచి తనకు తానుగా



హీనస్థితిని పొందుతాడు. అలాంటి వాడిని చూసి ఇతరులకు జాలి కలుగుతుంది కానీ వాడుదాన్ని ఆనందంగా భరించటం కూడా గమనించవచ్చు.

తట్టుకోలేని ఆర్థిక సమస్యలు, అనారోగ్య మానసిక సమస్యలతో తల్లడిల్లే వారియందు దైవం నిర్దయగా తోస్తుంది. మనకూ వాళ్లకూ కూడా. అయితే ప్రకృతికి కానీ మూల తత్త్వానికి కానీ మనను శిక్షించుదామని వుండదు. మనకు ఇవ్వబడేది 'శిక్షణే',.. ఎల్లాంటి పరిస్థితులలోను 'శిక్ష' కాదు. మనకు శిక్షగా పరిణమించిందంటే నిజానికి sufference వేదనలను అనుభవించటం ద్వారా మనిషి చాలా నేరుస్తాడు. ఎన్ని విన్నా ఎన్ని చదివినా రాని పరివర్తన క్లేశములను ఎదుర్కొంటున్నపుడు వస్తుంది.

ఏదిఏమయినా ఏది సామూహిక కర్మ ఏది వ్యక్తిగతం అని విడదీయటం కొంచెం కష్టము యోగపరంగా అనవసరం కూడాను. whole mankindను single unit గా అనుకొన్నపుడు వాడు బ్రహ్మత్వాన్ని పొందవలసిన వాడుగా ఉంటాడు తప్ప ప్రత్యేకంగా identity అవసరం లేదేమో.

ఇక కర్మను బంధంగా కాకుండా ఎలా ప్రవర్తించాలో పెద్దలు చెప్తూ వచ్చారు. నువ్వు ఏం చెయ్యాలి అనుకొంటున్నావో అంటే మనకు ఏది అనుకూలమో అది కాక కర్తవ్యాన్ని గుర్తించి అనుసరించటం ఒక మెట్టుగా చెప్పారు.

నేను చేస్తున్నాను' అన్న భావనతో కాకుండా 'నాద్వారా పనులు జరుగుతున్నాయి' అనుకొన్నపుడు కర్మ బంధం నుంచి తప్పుకోవటం తేలిక అన్నారు.

మన మెమొరీని బట్టి ప్రవర్తన, ప్రవర్తనను బట్టి మెమొరీ వుంటాయి కనుక సరిచూసుకోమన్నారు. old historyని తొలగించు ఏది అవసరమో అది చేయటంగా చెప్పారు.

నేను, నాది అనే చిన్న పరిధులను దాటి కాలస్వరూప స్వభావాలను లయించి ప్రకృతి ధర్మాలను, గుణాలను దాటి సర్వాంతర్యామిత్వము నేందు

ఉండుట చివరి మెట్టుగా చెప్పారు.

అటువంటి కైవల్య స్థితియందు ఉండటానికి మనసును వినిర్మలము చేసుకొంటూ, మనసును బుద్ధియందు, బుద్ధిని చిత్తమునందు ఇలా రాహిత్యాన్ని పొందవలసిందే తప్ప మరో మార్గము లేదు అన్నారు. ఇందుకుగాను మన జీవన విధానంలో చేసుకోవలసిన చిన్న సర్దుబాట్లు-

- జీవితంలో మనకెదురయ్యే సమస్యలకు ప్రక్కవారిని వేలెత్తి చూపటం, వారిని బాధ్యులుగా చేయాలని చూడటం తగ్గించుకోవాలి.

-ఒక వ్యక్తి పట్లకాని ఒక వస్తువుపట్లకానీ తీవ్రమయిన ఇష్టము లేదా ప్రేమను లేదూ అంటే స్థాయిలో వున్న ద్వేషాన్ని పోగొట్టుకోవటం అంటే అతి కోరిక లేక అతి ద్వేషము లేని తేలికపాటి జీవన విధానం మనను స్వేచ్ఛగా ఆలోచింపచేస్తుంది.

-వ్యక్తులను, వస్తువులను సక్రమమైన పద్ధతిలో అర్థం చేసుకొంటూ మనకెదురయ్యే సంఘటనలను మన స్వభావాన్నిబట్టి కాకుండా అవి చెప్తున్న పాఠాన్ని కర్తవ్యం రూపంలో నిర్వర్తించగల వారముగా మనల్ని సరిదిద్దుకోవాలి.

-అసలు సృష్టే గజిబిజి అల్లిక. ఈ అల్లికలో మనం పడే బాధలకు కారణం ఇప్పటిదో పూర్వపుదో తెలీదు. అంటే **end result** వచ్చేటప్పటికి దాని కారణ కర్తృత్వాలను మరచేటట్లు చేయటమే ప్రకృతి మాయ. ఎంతో అస్పష్ట సంక్లిష్ట అవ్యక్త కర్మ సూత్రాలను అర్థం చేసుకొన్న వారయినా, లేదూ ఎంత మెట్ట వేదాంతం చదివినా. ఎంత రక్షణ వుందనుకొన్నా ఒక చెడును మనద్వారా జరుగకుండాను, మనకు జరుగకుండాను నిగ్రహించే సామర్థ్యం ఒక్క గురువు రూపంలోవున్న భగవత్ తత్త్వానికి సాధ్యం కాని మరోలా కాదు. ఎందుకంటే ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నవారు తప్ప కర్మ గతిని మార్చలేరు. ఒకవేళ ఎవరయినా తీవ్ర సంకల్పంతో ఆపగలిగినా అది వేరే రూపంలో తన పని తాను చేసుకొని వెళుతుంది తప్ప పూర్తి స్వాంతన కలుగకపోవచ్చును.



వీటన్నిటికి పరిష్కారమా అన్నట్లు ఇప్పటివరకు సృష్టిలో ఎన్నడూ లేని విధంగా కర్మను యోగం ద్వారా తీసివేస్తాను అని మొట్టమొదట చెప్పినవారు మాస్టర్ **CVV**గారు. సాధన వలన కర్మ ఒత్తిడిని తట్టుకొనే ఓర్పు, అలాగే మునుముందు మనం చేయవలసిన కర్మలపట్ల జాగ్రత్త మాస్టరుగారి కృపవలన మానవాళికి అందుతుంది. కర్తృత్వభావన లేకుండా పనులు సాగటమనే ప్రక్రియను మాస్టరుగారి డైరెక్ట్ మీడియమ్స్ అయిన శ్రీ **MN**గారు, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు నడచి చూపారని వారి శిష్యుల ద్వారా మనకు తెలుస్తుంది. శ్రీ మైనంపాటి నరసింహంగారు **initiation** ఇస్తూ ఇస్తున్నది మాస్టరుగారే నేను కాదు అనేవారట. అలాగే శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ట్రీట్‌మెంట్స్ ద్వారా ఆరోగ్యయోగ లాభాలను **(prana treat, yoga teach)** పంచుతూ ఈ నిర్వహాకత అంతా మాస్టరుగారిదే అన్న దృఢ విశ్వాసంతో ఉండేవారట. వారి శిష్యులయిన శ్రీ బి.శేషగిరిరావుగారు, శ్రీ కొత్త రామకోటయ్యగారు, శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు అదే బాటలో ఉండి 'నేను చేస్తున్నాను' అన్న కర్తృత్వభావన లేని స్థితిలో దివ్యకార్యాలు నెరపిన కారణజన్ములు వారంతా. అలా నడిచే పద్ధతి ఒకటుందని మనకు మార్గదర్శకం చేస్తున్నారు.

మనలనావరించివుండే కర్తృత్వభావన పోవటం అంత తేలికయిన విషయమేమీ కాదు. మాయావరణానికి కారణమైన భృక్తమునకు మూలంగా ఉన్న కర్మ రహితమవ్వాలంటే సృష్ట్యాది నుంచి ఇప్పటివరకు నడచిన సృష్టి పొరలు తొలగి బ్రాహ్మీయస్థితి యందు లయించాలి. కర్మరాహిత్యాన్ని పొందిన వాడే జననమరణ చక్రాన్ని దాటి శాశ్వత ప్రజ్ఞగా ఉంటాడని పెద్దలు చెపుతారు. అందుకు మాస్టరు **CVV**గారు మనకు అనుగ్రహించినది పరమప్రేమ **(pure love)** 'లౌ' **(love)** అనే నావతో చీకాకులు అనే సముద్రాన్ని దాటగలరు అన్నారట మాస్టరు గారు (ప్రభాకర ప్రవచనాలు- శ్రీ కొత్త రామకోటయ్యగారు) ఈ సృష్టి అల్లికల అల్లకల్లోలంలో మనను ఒడ్డుకు చేర్చే సాధనం 'పరమప్రేమ' అని తెలియచెప్పారు. 'తన ప్రేమ సర్వలోక వ్యాపకము కానంత వరకు

ఎవ్వడుకాని కడతేరజాలడు' అని నిష్కర్షగా చెప్పారు మాస్టరుగారు. అలాంటివాడు సంసార బంధమున కొట్టుకులాడవలసిందే అంటూ తేల్చేశారు. (ప్రజ్ఞాప్రభాకరము- శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు).

అవునుకదా! అత్యున్నతము, సర్వోత్కృష్టమయిన దానిని పొందేందుకు మనం భౌతికంగా, ఆత్మికంగా చక్కబడాలి. దృఢమైన సంకల్పశక్తిని ఉపయోగించి నమ్మకంతో సాధన చేసిన వారికి కర్మ నివృత్తి అవుతుంది. అలవాటుగా కర్మలను చేసుకొనిపోయే నాడీ వ్యవస్థలోని కొన్ని భాగాలను 'అదుపు'లో ఉంచుకోవటం యోగసాధన ద్వారా మాత్రమే సాధ్యం. అలాగే మాస్టరు **CVV**గారు అనుగ్రహించిన **pure love** ప్రతిరూపముగా **"we principle"**ను చెప్పుకోవచ్చునేమో. ప్రపంచంలో ఏ మూల చెడువున్నా ఇంకా సున్నితంగా చెప్పుకోవాలంటే ప్రతిక్రియకు దారితీసే కర్మ ఎక్కడవున్నా అది ఏదో విధంగా పంచబడుతుంది. కనుక **individual**గా అవి తెగటం కష్టం కనుక (అసాధ్యం కాదు) సమస్త సృష్టి అత్యున్నత దైవికశక్తితో నడవాలని సంకల్పిస్తుంది. **pure love**తో కూడిన **"we principle"** అంతరంగాన్ని ప్రకాశింపచేసినపుడు ఈ గజిబిజి తగ్గిపోయి ప్రతి దానికి కారణం స్పష్టంగా తెలియవస్తుంది. ప్రక్కవారి బాధలను, ఇంకా సూక్ష్మంగా ప్రతిజీవి అనుభవిస్తున్న వేదనల్ని తనవిగా భావించి వాళ్లకు భాగవత మార్గం చూపి సమత్వంతో నడిచేవాడు తెలియకుండానే తన కర్మ బంధనాల నుండి విముక్తుడు అవుతాడు. ప్రక్కవారి బంధాలను పోగొట్టగల 'కర్త'యై వుంటాడు. ఒకడు చెప్పినట్లు చేయటం 'కర్మ'. స్వ- ఇచ్ఛను పొంది దివ్య మానవునిగా ఉన్నప్పుడు 'కర్త'. భ్రమలు, ఇచ్ఛలు లేని దివ్య అంతఃకరణయే దానికి దారి దివ్వె.. అందుకు సాధన సమర్పణలే మార్గంగా చెప్పారు పరమ గురువులు.

సాధారణంగా మనకు కర్మ చేయటంపట్ల, దాని ఫలితం పట్ల ఉన్న ఉత్సుకత వాటిని గురించిన భ్రమలు వెన్నాడుతుంటాయి. పరతత్వము నుంచి మనను వేరుచేసేవి ఈ కర్మ భావనలే. అలాగే క్షరుడు, అక్షరుడు కలిసి నర్తించే దేహధారులయిన మనం ప్రకృతి శక్తులకు, తల్లితండ్రులకు సన్మార్గమున



నడిపే గురు పరంపరకు పూర్వులు చెప్పినట్లుగా పితృ ఋణం, ఋషి ఋణం అంటూ ఎందరిపట్లో బాధ్యత కలిగి ఉంటాం. వేరు భావ పూరితమైన ఋణ కర్మలు కరిగేటపుడు కొంత ఒత్తిడి వుంటుంది. శారీరకంగా చేసిన చెడు వాసనలను శరీరం ద్వారా వదిలించేటపుడు, మానసిక సూక్ష్మ కక్ష్యలలో దాగున్న చెడు వెలికి వచ్చినపుడు మనం శారీరకంగా, మానసికంగా కొంత చికాకును చవి చూడవలసి వస్తుంది. అపుడు మాస్టరుగారి ప్యూర్‌లవ్ హారన్ కవర్‌లాగా రక్షిస్తుంది. మాస్టరు **CVV**గారు విశ్వంలో చేస్తున్న మార్పుల వలన గ్రహ నక్షత్రాల నుంచి **negative force** తగ్గటంతో మనకు సాధనానుభవాలు త్వరితగతిన అందించబడతాయి. మన శరీరాలు బ్రాహ్మీయ ప్రజ్ఞతో పని చేస్తున్నవన్న ఎరుక అందుతున్నపుడు కర్మ బంధనాలు సడలుతాయి. సునిశితమైన కార్యకారణ సంబంధం పూర్ణ యోగులకు అందుతుందని వింటున్నాం కదా! అందుకే -

**pure thought** ద్వారా **pure memorandum**
**pure memorandum** ద్వారా **pure memory**
**pure memory** ద్వారా **pure love**
**purel love** ద్వారా **pure consciousness.**
**master CVV namaskaram.**

('నేను' చేస్తున్నాను అన్న 'కర్మ బంధం' నుంచి -
'మన' ద్వారా పనులు జరుగుతాయన్న
'కర్మ సందేశా'న్నందించిన గురుదేవులు
శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్యులు,
శ్రీ కొత్త రామకోటయ్య తాతగార్లకు ప్రణమిల్లుతూ)

# గ్రంధ పరిచయము

కాంతికిరణాలు(శ్రీసోచిరాజుశేషగిరిరావుగారి డైరీ) దీనిని గ్రంధముఅనుటకంటే ఇది శ్రీ పోచి రాజు గారి యోగవిశ్లేషణ అనవచ్చును. ఇందులోశ్రీమల్లాదిపున్నయ్యగారి పదార్చనము పేజీ లలో పొందు పరచినారు.ఈగ్రంధముచదువుటవలన మనకు వారి లాగ మంచివారుగా మసలటానికి మాస్టర్సి.వి.వి గారి యోగం చేసుకొనుటవలన కలుగు ఆత్మవికాసంకు, యోగంలో జరుగు వర్కింగ్స్ గురించి వీరిడైరీలలో వివరించియున్నారు. కానీవీటితోసాటు యోగావిషయములు కొన్ని వివరిస్తే ఇంకాబాగుండేది. వీరిడైరీలన్నీ కూడా రెండంశాలలతోనే ఎక్కువ కూడి యున్నవి. మాటి మాటికి వీరిని సోకిన శారిరక వేదనలు, యోగసాధనలో స్థూల శరీరం లో జరిగిన ఏక్షన్లు, అలాగే వీరి యోగనుభావాలు. వీరికి శ్రీకొత్త రామ కోటయ్య గారి తో గల అనుభవాలు, వారి తో సాగించిన యోగప్రయాణము, వీరు వ్రాసిన సావిత్రి రచనలో శేష గిరిరావు తోడ్పాటు. మొదలగువి పొందు పరచి యున్నా రు. ఆలాగే వీరి కి శ్రీఇ.కే గారికి, శ్రీప్రభాకర డైరీలలో అంతా పద్యాలమయంగా ఉంటుంది, మొత్తంగా ఇది యోగాసాధకులకు ఒక సూచిక కాగలదు రేండవ భాగం

**పేజీ 350**

ఈభాగములో 'దిక్సూచి' అనె హెడ్డింగులో "లంకా విజయసారది" వ్రాసిన సంగతులు చాల అకర్షణగా ఉన్నాయి. వారు శ్రద్ద తీసుకోని ఈరెండవభాగాన్ని

వెలుగులో తెచ్చుటకు పడ్డ శ్రమ వివరించారు. ముఖ్యంగా సారది గారు 'ఈకాంతి కిరణాలు రెండు భాగాలు అని మాస్టరు గారిచ్చిన మంత్ర భాగానికి వ్యాఖ్యగా నాకు ద్యోతకమవుతున్నాయి' అనివ్రాశారు. అది గమనించు, ఆకళింపు చేసు కో అన్నట్లు యున్నవి.

**8.2.1992** విజయవాడ **పేజి 8**

వీరు, శ్రీవేటూరి ఆనంద మూర్తి గారు కలసి శ్రీసి.యు.స్ ఆర్ శర్మ గారింటికి

వెళ్ళడం 6గం ప్రేయరు చేసుకోవడం,వారి వద్ద మాస్టరు సి.వి.వి గారి వివధ భంగిమలతో ఉన్న పాటో లు చూడటం ఆతరువాత శ్రీఅనంద మూర్తి గారు శర్మ గారితొ వారివద్ద నున్న 60 సంపుటాల మాస్టరుగారి బైండుపుస్తకాలు ఉండటం వాటన్నిటిని మైక్రో ఫిలిం తీయడినికి శర్మ గారితొ ఒప్పందము కుదుర్చుకొనిరి. ఆతరువాత ఢిల్లీ లోని సంభందిత అధికారులతొ శ్రీఅనందమూర్తి గారు ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి,మాస్టరుగారి డైరీలు, అదర్ బుక్స్, మైక్రోఫిలింమ్ ప్రభుత్వము వారే వచ్చి తీసే ఏర్పాటు చేసినారు. వాటిలో ఒకకాపి ఆంధ్రప్రభుత్వ అభిలేఖ నాశాఖలొకలదు. ఒకటి ఢిల్లి ఆర్కియొలాజికల్ కేంద్రంలోకలదు. శ్రీఆనందమూర్తి గారి కృషి, శ్రీపి.యస్.ఆర్.శర్మ గారి సౌజన్యం



అభినందించ దగ్గది.ఈవిషయములు వారు డైరీలలో వ్రాసియున్నారు

**నారయణఅయ్యరు ఒకమారు ఆయన కుటుంబము ఆకలితోఅలమటిస్తూ , ప్రేయరులో మాస్టరు సి.వి.వి గారికి తనపరి స్థితి గూర్చి విజ్ఞప్తి చేసుకున్నారట. మరికొంతసేపటికి, ఎవరొ తెలియని వ్యక్తి వచ్చి ఆహారంఇచ్చి వెల్లారట. ఆతరువాత మాస్టరుగారే స్వయంగా అయ్యరుగారితో నీవిచ్చిన కాంట్రాక్టులో ఏమిఅడగనన్నావుకదా అన్నారట. చిత్తం క్షమించండి మరెప్పుడు కాంట్రాక్టుకు భంగంకలిగంచ నని క్షమాపణ చెప్పు కొన్నారట. అదే చౌదరి గారు కొత్త రామకొటయ్య గారు ఒకసారి హయ్యర్ మేధమెటిక్స్ గురించి ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ తొ వారుచేసిన ప్రసంగం అందరిని అబ్బురపరచే ది గా ఉన్నదని వ్రాశారు.**

**7.3.92**

**శ్రీశేషగిరి రావుగారు ప్రేయరులొ శ్రీరామకోటయ్యగారిని దర్శించుకోవడం వివరించారు.**

**మెరిడియన్ ప్రేయరు 50 నిమిషముల తరువాత నిద్ర అందులొ రామకోటయ్యగారుమంచియవ్వనంలోఉన్నారు ఆయనతో కొంతసేపుసంచారంత్రోవలో మీరువెళ్ళిపోయరనుకున్నాను అన్నారువారితో వీరుదానికి ఇదుగో మీకు కనిపిస్తున్నానుకదా అన్నారు దీనినిబట్టి భౌతికంగా దూరమైన కొందరు గురుతుల్యులు భౌతికంగాదురమైనా వారు శిష్యులకు యవ్వనరూపంలో నే దర్శనమిస్తారనటానికి ఇదినిదర్శనంగా నిలుస్తుంది.**

**30.1292 భద్రాచలం**

**భద్రాచలం ఆలయంలో ప్రేయరు స్వామి దర్శనం**

**11-02-1993**

**ట్రీట్ మెంటులో అనారోగ్యంతో ఉన్నవారి బాధలు ట్రీట్ చేసేవారు కొంత అనుభవం తీసుకోవాలి**

**వారు అమ్మాయి వారింట ప్రేయరుచేయుటం తలనరాలు,కాళ్ళు లాగటం ఆరంభించాయి, ఎంతోశ్రమఅనిపించింది.ఆ తర్వాత అమ్మాయిని అడిగితే అల్లుడికి,వివులకు,ఆ బాధలున్నాయనన్నది. ప్రేయరులయినతరువాత అబాదలు తగ్గినాయన్నది.**

**ఈ డైరీ ల లో ఎక్కువగా ఓం కారంతో ప్రేయరు, అలాగే గాయిత్రీ ఉ ఛ్చారణ తో మెడిటేషన్ కనబడుతుంది.**

**వారు శరీరం త్యాగం చేశారు అంటె వారు శరీరంవదిలె ముందు రోజువరకు**

తనలొాజరిగె యోగవికాసాన్ని గమనించి రికార్డు చేశారన్నమాట. వీరు నిజంగాధన్య జీవులు.

**21.03.2000**

వీరి కుంభ కోణ యాత్ర విశేషాలతో కూడుకొనియున్నది.

**09.12.2000**

వీరి కి ఆరోగ్యం బాగలేకపోవడం దీన్ని వారు కంఠాభరణయోగం అన్నారు. తరువాత వీరు పడిన భాద అంతా వ్రాసి యున్నారు.

ఈరెండవ భాగంలో ది11.1.1992 నుండి ది06.072003 గల యోగవిశేషాల వివరాలున్నాయి. శ్రీ శేషగిరిరావు ది07.07.2003 న శరీరం త్యాగం చేశారు.అంటె వారు శరీరంవదిలె ముందు రోజువరకు తనలొాజరిగె యోగవికాసాన్ని గమనించి రికార్డుచేశారన్నమాట. వీరునిజంగా ధన్య జీవులు.

అమ్మాయిఇంట్లో ప్రేయరు,శ్రీఅక్కిరాజు విద్యారణ్యులుగారి తో ఇంటర్వ్యు

1)ఆయనతమ్ముడు కురవ్రానికి 21 రోజుల జ్వరంతో ఉన్నవానికి ఆవకాయ పత్యం

2)గుంటూరుప్రభుత్వఆసుపత్రిలో మెంటల్ కేసు ట్రీట్మెంటు (విద్మారణ్యులవారితో)

3)తండ్రి నిత్యానందంగారి వాచిన కాళ్ళకు కుమారుడు విద్యారణ్యు లుచూస్తే మరుక్షణంలో సన్నపడ్డాయి అదితండ్రి గారి యోగ గరిమ

4)నిత్యానందంగారి తుది క్షణాలు

5) వై.భుజంగరావు గారు రమణమహర్షి గారికి ట్రిట్మెంటు చేయటం

<u>డల్ గాఉంటే</u>

మాష్టరుగారు అన్నమాటలు నీకునేను డైరక్టుగా ఎనర్జి సప్లయి చేస్తుంటే, ఎందుకునివు కంగారువడతావు, ఏమిభయంలేదు.ఉత్సాహంగా ఉండినీవనులు చేసుకుంటుండు.ప్రేయరుశ్రద్దగా చేసుకుంటున్నావు కదా! అన్నమాటలు దైర్యాన్నిచ్చాయు అనివ్రాసుకున్నారు.

**13.11.97**

ప్రేయరులో శరీరంలో ఏవోకొన్నితేడాలుంటాయు,వాటిగురించి ఆలోచిస్తారెందుకు మాష్టరును ఏకగ్రతతో ధ్యానిస్తే అవే సర్దుకుంది అన్నారు.

పరిచయ కర్త : అక్కిరాజు అచ్యుత రామశర్మ



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు. సూర్యోదయం సమయములో ఉన్న తిధిని ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశులకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| First full moon & first new moon courses | chaitram | Sravanam | Margasiram |
| Second F.M &second N.M. | vaisakham | Bhadrapadam | Pushyam |
| Third F.M. & third .M. | Jestam | Aswvayujam | Magham |
| Fourth F.M. & fourth N.M. | Aashadam | Kartheekam | Phalgunam |

**12-7-2014** శనివారం పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్
**15-7-2014** మంగళవారం ధనిష్ట నక్షత్రం
**22-7-2014** మంగళవారం అరుంధతి రెగ్యులేషన్స్
**26-7-2014** శనివారం అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్
**10-8-2014** ఆదివారం పౌర్ణమి - 1వ-ఫుల్ మూన్ కోర్స్
**11-8-2014** సోమవారం ధనిష్ట నక్షత్రం
మాస్టరుగారి పుట్టినరోజు కాన్ఫరెన్స్
**18-8-2014** సోమవారం అరుంధతి రెగ్యులేషన్స్
**25-8-2014** సోమవారం అమావాస్య - 1వ-న్యూ మూన్ కోర్స్
**8-9-2014** సోమవారం ధనిష్ట నక్షత్రం
**9-9-2014** మంగళవారం పౌర్ణమి - 2వ-ఫుల్ మూన్ కోర్స్
**14-9-2014** ఆదివారం అరుంధతి రెగ్యులేషన్స్
**24-9-2014** బుధవారం అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్